DATE: 01-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 04

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శుక్రవారం 01 ఏప్రిల్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



మోడీజీ... ఆనాటి మాటలు ఏమయ్యాయి
యూపీఏ హయాం నాటి ట్వీట్లను రీట్వీట్

2లో




వరంగల్ ఎంజీఎంలో దారుణం
ఐసీయూలో రోగి వేళ్లను కొరుక్కుతిన్న ఎలుకలు

5లో



## పెట్రో ధరలపై
# భగ్గుమన్న కాంగ్రెస్

### దేశవ్యాప్తంగా దద్దరిల్లిన నిరసనలు

### పార్లమెంటులో నిలదీసిన కాంగ్రెస్ ఎంపిలు

### విజయ్ చౌక్ వద్ద రాహుల్ ఆధ్వర్యంలో ధర్నా

### మధ్యప్రదేశ్, చెన్నై, తెలుగు రాష్ట్రాల్లో నిరసనలు

న్యూఢిల్లీ,మార్చి31: ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ మండిపడింది. పదిరోజుల్లో తొమ్మిదిసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పిలుపుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. పెంచిన ధరలను పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపు.. సామాన్యుడికి భారంగా మారిందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి దిల్లీలోని విజయ్ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. అంతకుముందు పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెట్రో ధరలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కెమెరాల్లో నీతులు వల్లిస్తూ.. దేశాన్ని దోచేస్తున్నారని మోడీ సర్కారుపై రాహుల్ గాంధీ విమర్శలకు దిగారు. చమురు ధరలు భగ్గుమంటుంటే ఫకీరుని ప్రశ్నించినా మోడీ గురించి అన్నారు. జోలె పట్టుకుని మాయమాటలతో దేశాన్ని దోచుకునేందుకు బయల్దేరారంటూ దుయ్యబట్టారు. ఆసియాలోని పలు దేశాల పెట్రో రేట్లు, భారత్‌లో ఉన్న చమురు ధరలను పోల్చుతూ రాహుల్ ఓ ట్వీట్ చేశారు. 'పెట్రోల్ రేట్లను భారత కరెన్సీ ప్రకారం చూసుకుంటే.. అఫ్గానిస్థాన్ లో రూ.66.99, పాకిస్థాన్ లో రూ.62.38, శ్రీలంకలో రూ.72.96, బంగ్లాదేశ్ లో రూ.78.53, భూటాన్ లో రూ.86.28, నేపాల్ లో రూ.97.05, ఇండియాలో రూ.101.81గా ఉంది' అని రాహుల్ ట్వీట్ చేశారు. ధరల పెరుగుదల నుంచి భారత్ కు విముక్తి కలగాలనిహ్యాష్ ట్యాగ్ ను ట్వీట్ కు జత చేశారు. ఇకపోతే ద

- మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్
# ఆందోళన

### పలు ప్రాంతాల్లో ధర్నాలు, రాస్తారోకోలు

### సిలిండర్లకు దండలు వేసి ఊరేగింపు



హైదరాబాద్,మార్చి31: ధరల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. పెంచిన ధరలను దించాలని డిమాండ్ చేశారు. పలు జిల్లాల్లో సిలిండర్లకు దండలు వేసి నిరసనల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. నారాయణ పేట జిల్లా కోస్గి లో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్ చార్జీలను తగ్గించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శివాజీ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్‌కు పూల దండలు వేసి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధరలు తగ్గించేవరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. పెట్రో, గ్యాస్, కరెంట్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని దోచుకుంటు న్నాయని మండిపడ్డారు. బీఎన్ రెడ్డి నగర్ నుంచి వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వరకు ర్యాలీ తీశారు. పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ...ఓ వ్యక్తికి గుండు కొట్టించి నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలంలోని తుంకిమెట్లలో హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై ఏఐసీసీ పిలుపుతో ఆందోళన నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి గ్యాస్ సిలిండర్లు ముందు పెట్టుకుని నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఆందోళనతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి

## వరుసగా పెరుగుతున్న
# పెట్రో ధరలు

### ధరలను పెంచుతూనే ఉన్న చమురు సంస్థలు



న్యూఢిల్లీ,మార్చి31: పెట్రోలు, డీజిల్ ధరలు గురువారం మరోసారి పెరిగాయి. బుధవారం నాటి ధరల కంటే ఈరోజు పెట్రోల్, డీజిల్‌లపై లీటరుకు 80 పైసలు పెరిగింది. ఇంధన ధరల్లో గురువారం మార్పుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.101.81కి అమ్ముడవుతోంది.

- మిగతా 2లో

## రాజ్యసభలో
# అనుభవజ్ఞులే ఎక్కువ

- వారి అనుభవమే ఉపయోగపడింది
- మంచి చట్టాలు తీసుకుని రావడంలో వారిదే ముఖ్యపాత్ర
- రిటైర్ అవుతున్న సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోడీ

### సభ్యులతో కలసి గ్రూపు ఫోటో దిగిన ఛైర్మన్ వెంకయ్య, ప్రధాని



న్యూఢిల్లీ,మార్చి31: మన రాజ్యసభలో చాలా అనుభవజ్ఞులైన సభ్యులు ఉన్నారని, మంచి చట్టాలు చేయడంలో వారి అనుభవం ఎల్లప్పుడూ ఉపయోగపడాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కొన్నిసార్లు అకడమిక్ నాలెడ్జ్ కంటే అనుభవానికే ఎక్కువ శక్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ రోజు రిటైర్ అవుతున్న రాజ్యసభ ఎంపీలు మళ్లీ తిరిగి సభకు ఎన్నికవ్వాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. రాజ్యసభలో గురువారం 72 మంది ఎంపీల పదవీకాలం ముగిసింది. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ,

- మిగతా 2లో

- మధ్యాహ్నం వేళ బయటకు రావద్దన్న ఆరోగ్యశాఖ
- జాగ్రత్తలు పాటిస్తూ గడపాలని సూచించిన శ్రీనివాసరావు

## దంచికొడుతున్న
# ఎండలు

### ఉష్ణోగ్రతలకు తోడు వడగాలులు

### ఉత్తర తెలంగాణలో పెరుగుతున్న ఎండవేడిమి


### జాగ్రత్తగా ఉండాలని వైద్యుల హెచ్చరికలు

హైదరాబాద్,మార్చి31: రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి.అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 43.9 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా చేప్రాలలో 43.8, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో 43.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం నుంచి 2- 4 డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయని పేర్కొన్నది. ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ ఏడాది పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరుకొనే అవకాశం ఉంటుందని తెలిపింది. బంగాళాఖాతం నుంచి రాష్ట్రంలోకి గాలులు వీస్తాయని, ఉత్తర, దక్షిణ ద్రోణి తెలంగాణపై ఏర్పడుతుందని,

- మిగతా 2లో



## ప్రజానాడి



# కేంద్రంతో ప్రత్యక్షపోరాటంలో టీఆర్ఎస్




- వాయిదా తీర్మానాలతో ఇరుకున పెట్టే యత్నం
- ఎస్సీ వర్గకణ సమస్యపై చర్చకు పట్టు
- చర్చకు తిరస్కరణతో పార్లమెంట్ నుంచి వాకౌట్
- 8ఏళ్లుగా వర్గగీకరణను కేంద్రం తొక్కిపెట్టింది

### మీడియా సమావేశంలో టీఆర్ఎస్ ఎంపీల విమర్శలు

న్యూఢిల్లీ,మార్చి31: కేంద్రంతో అమీతుమీకి సిద్దమయిన టిఆర్ఎస్ రోజుకో సమస్యతో పార్లమెంటులో వాయిదా తీర్మానాలతో ఇరుకున పెడుతోంది. ప్రజా సమస్యలే లక్ష్యంగా బాణాలు ఎక్కు పెడుతోంది. వరుసగా వాయిదా తీర్మానాలను ప్రతిపాదిస్తూ చర్చలకు డిమాండ్ చేస్తోంది. తాజాగా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై చర్చించాలని పార్లమెంటు ఉభయసభల్లో టీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ

- మిగతా 2లో

# పెట్రో ధరలపై భగ్గుమన్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

జపెరుగుతున్న పెట్రో ధరలకు నిరసనగా ఢిల్లీలోని విజయ్ చౌక్ వద్ద కాంగ్రెస్ ఎంపీలు ప్రదర్శన చేపట్టారు. 'మెహంగాయి ముక్త్ భారత్ అభియాన్' అనే పేరుతో నిరసనలకు దిగారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. పెరుగుతున్న పెట్రో ధరలు, ద్రవ్యోల్బణానికి నిరసనగా ఎంపీలు నినాదాలు చేశారు. పార్లమెంటులో ఇంధనం ధరలపై అడిగితే కేంద్రం జవాబు చెప్పట్లేదని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చమురు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. గత పది రోజుల్లో తొమ్మిది సార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగాయన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నా, పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారినా చలించడం లేదని రాహుల్ విమర్శలు గుప్పించారు. ఇంధన ధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వివిధ రూపాల్లో పేదవారి నుంచి ప్రభుత్వం డబ్బులు దోచుకుని పారిశ్రామికవేత్తలకు ఇస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయని నేను ఇంతకుముందే చెప్పాను. ఇప్పుడదే జరుగుతోందని రాహుల్ గాంధీ అన్నారు. ఇంధన ధరల పెరుగుదలకు నిరసిస్తూ.. మధ్యప్రదేశ్మాజీ సెం కమల్‌నాథ్ ఆధ్వర్యంలో మహిళలు ధర్నాలకు దిగారు. గ్యాస్ సిలిండర్లకు దండలు వేస్తూ నిరసనలు చేపట్టారు. చెన్నైలోనూ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధరలను తగ్గించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతృత్వంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు.

పెరుగుతున్న పెట్రో ధరలు, ద్రవ్యోల్బణానికి నిరసనగా ఎంపీలు నినాదాలు చేశారు. పార్లమెంటులో ఇంధనం ధరలపై అడిగితే కేంద్రం జవాబు చెప్పట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ నేతలు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంధనం ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ఎంపీలు.గత




10 రోజుల్లో 9 సార్లు పెట్రోల్,డీజిల్ రేటు పెరిగిందన్నారు. పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని కాంగ్రెస్ నేత ఖర్గే అన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అధిర్ రంజన్ చౌదరి, మల్లికార్జున్ ఖర్గే, అభిషేక్ సింఘ్వీలు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

# దంచికొడుతున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

దీంతో వచ్చే వారం వర్షాలు వస్తాయని వెల్లడించింది. మొత్తంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వారం, పది రోజులుగా ఎండలు దంచికొడుతున్నాయి. ఎండవేడిమికి మధ్యాహ్నం ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 43.1డిగ్రీల ఉష్ణోగ్రత నమో దైంది. దీంతో వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉదయం 7గంటల నుంచే ఎండ చురుకుమంటోంది. 11 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితిలేదు. మధ్యాహ్నం మూడు గంటలవరకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇంట్లో ఉన్నా తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. పగటి ఉష్ణోగ్రత



పదిరోజులు గా 39నుంచి 41డిగ్రీలమధ్య నమోదుకావడంతో నిప్పుల కొలిమిగా మారింది. ఉదయం 10నుంచి 11గంటల మధ్య ఉష్ణోగ్రతలు 39నుంచి 40డిగ్రీల సెల్సియస్ నమోదవుతోంది. మధ్యాహ్నం 12నుంచి మూడు గంటల వరకు 41 డిగ్రీలు నమోదవుతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతలపానియాల విక్రయాలు ఊపందుకుంటున్నాయి. ఆదిలాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన రంజన్లను విక్రయిస్తుండడంతో ప్రజలు కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కూలర్లకు గిరాకీ పెరిగింది. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పగటిపూట అవసరమైతే తప్ప బయట తిరగొద్దు. శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దు. డీహైడ్రేషన్‌కు గురవకుండా మంచినీటిని అధికంగా తీసుకోవాలన్నారు. కాటన్ దుస్తులనే ధరించాలి. ఎండలో ప్రయాణించాల్సి వస్తే ముఖానికి రుమాలు కట్టుకోవాలి, టోపీలు, చలువ అద్దాలు, గొడుగు, హెల్మెట్ ధరించాలి. పంచదార, మజ్జిగ, నిమ్మరసం, ఉప్పుకలిపిన నీటిని తరుచూ తాగాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, మంచిర్యాల జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిందని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. ఈ ఆరు జిల్లాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్‌లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని తెలిపారు. 2015లో వడదెబ్బ, సన్ స్ట్రోక్ డెత్స్ ఎక్కువగా సంభవించాయి. ప్రజలను ఎండలను దృష్టిలో ఉంచుకొని తమ టైమ్ టేబుల్‌ను సిద్ధం చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దన్నారు. ఈ మధ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అందువల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. తప్పని పరిస్థితుల్లో బయటకు వస్తే రక్షణ చర్యలు తీసుకోవాలని, నలుపు రంగు దుస్తులకు దూరంగా ఉండాలని సూచించారు. చెమట రాకపోవడం, నాలుక ఎండిపోవడం, పెదాలు పగిలిపోవడం, నీరసంగా ఉండటం, తలనొప్పి, వికారంగా ఉండటం, గుండెదడ, మూత్రం రాకపోవడం లాంటి లక్షణాలు వడదెబ్బ లక్షణాలు అని శ్రీనివాస్ రావు తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని చల్లని ప్రాంతానికి తీసుకెళ్లాలి. పానీయాలు అందించాలి. గాలి బాగా తగిలేటట్లు చూడాలి. కుదుట పడకపోతే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యం అందించాలి. అప్పుడు వడదెబ్బ నుంచి బయటపడే అవకాశం ఉందని ప్రజారోగ్య సంచాలకులు పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు, జర్నలిస్టులు, వైద్యులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కలుషితం లేని నీటిని మాత్రమే తీసుకోవాలని శ్రీనివాస్ రావు చెప్పారు. కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి పానీయాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మసాలాలు తీసుకోవద్దన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. వృద్ధులు, పిల్లలతో పాటు గర్భిణి స్త్రీలు జాగ్రత్తగా ఉండాలి. గర్భిణి స్త్రీలు ఆస్పత్రులకు వెళ్లాలనుకుంటే మార్నింగ్, ఈవినింగ్ టైమ్స్‌లోనే వెళ్లాలని శ్రీనివాస్ రావు సూచించారు.

# కేంద్రంతో ప్రత్యక్షపోరాటంలో టీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

చాలా ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్నదని, ఉభయ సభల్లో కార్యకలా పాలు సస్పెండ్ చేసి ఈ అంశంపై చర్చించాలని వాయిదా తీర్మానంలో లోక్‌సభలో టీఆర్ఎస్ పార్టీ పక్ష నేత నామా నాగేశ్వరరావు కోరారు. ఇదే అంశంపై రాజ్యసభలో టీఆర్ఎస్ నేత కే కేశవరావు నోటీసులు ఇచ్చారు. వర్గీకరణతో వారి జనాభా ప్రకారం చట్టబద్ధమైన ప్రయోజనాలు అందేలా, వెనుకబాటు దనాన్ని దూరం చేసేందుకు రాజ్యాంగ సవరణ తీసుకురావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే చర్చకు తిరస్కరించడంతో లోక్‌సభ నుంచి టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. లోక్‌సభలో టీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు ఎస్సీ వర్గీకరణపై స్పీకర్ ఓం బిర్లాకు వాయిదా తీర్మానం నోటీసులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ పంపించిన ఎస్సీ వర్గీకరణ తీర్మానినీపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం.. కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నదని ఎంపీ నామ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని వాయిదా తీర్మానంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ విషయం చాలా ముఖ్యమైనదని.. ఈ అంశంపై సభ చర్చించాలని ప్రత్యేకనీగా స్పీకర్‌కి విజ్ఞప్తి చేశారు. వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరించిన స్పీకర్ ఓం బిర్లా టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. అలాగే రాజ్యసభలోనూ ఎంపిలు వాకౌట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలపై పార్లమెంటు ఉభయ సభల్లో టీఆర్ఎస్ ఎంపీలు పోరాడుతున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న చమురు ధరలపై కాంగ్రెస్




ఎంపీ మానికం ఠాగోర్ వాయిదా తీర్మానం ఇచ్చారు. అనంతరం టిఆర్ఎస్ ఎంపిలు మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసి పంపిన ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని.. కేంద్ర ప్రభుత్వం 8 ఏళ్లుగా తొక్కిపెట్టిందని తెరాస లోక్‌సభాపక్ష నేత నామ నాగేశ్వరావు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై తేల్చాలంటూ తెరాస ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ తిరస్కరించారని.. అందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసినట్లు చెప్పారు. 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అధికారంలోకి వచ్చిన భాజపా... 8 ఏళ్లుగా అణగారిన వర్గాలను మోసం చేస్తోందని నామ నాగేశ్వరరావు విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని 8 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం తీర్మానాన్ని తొక్కిపెట్టింది. 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల్లో భాజపా హామీ ఇచ్చింది. వర్గీకరణ చేయకుండా ఎస్సీలకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. ఎస్సీ వర్గీకరణ అధికారం కేంద్రం చేతుల్లో ఉంది. కేంద్రానికి చేతకాకుంటే రాష్ట్రాలకు అధికారం అప్పగించండి. ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ అనేక సార్లు లేఖలు రాశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా మాయమాటలతో కేంద్రం నెట్టుకొస్తోంది. కేంద్రం వైఖరిని ఎస్సీ వర్గాలు గమనించి గుణపాఠం చెప్పాలి. దళిత బంధు తరహాలో కేంద్రం కూడా ఎస్సీలకు పథకం ప్రవేశపెట్టాలని నామా డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కె. కేశవరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా పెరుగుతున్న పెట్రో ధరలు

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు దేశ రాజధానిలో డీజిల్ 80 పైసలు పెరిగి లీటరుకు రూ. 93.07గా ఉంది.37 రోజుల విరామం తర్వాత చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇంధన ధరల రోజువారీ సవరణను ప్రారంభించింది. 2022 మార్చి 22వతేదీ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుపై రూ. 6.40 చొప్పున పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు చివరి సవరణ గత ఏడాది నవంబర్ 4వతేదీన జరిగింది.త ఏడాది నవంబర్ 4వ తేదీ నుంచి గ్లోబల్ మార్కెట్లలో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. గ్లోబల్ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల భారతదేశంలో ప్రతీరోజూ పెట్రో ధరలు పెరుగుతుండటంతో ప్రజలపై అదనపు భారం పడుతోంది.

## గతపాలకుల కారణంగగానే తెలంగాన వెనకబాటు

హనుమకొండ,మార్చి31: గత పాలకుల నిర్లక్ష్యంతోనే తెలంగాణ అభివృద్ధి చెందలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అభివృద్ధిని వారుపూర్తిగా పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఐనవోలు మండలం నందనం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా సహకార భవనాన్ని ప్రారంభించారు. నందనం గ్రామంలో చెక్ డ్యామ్ కట్టించినా కరెంట్ కోతలతో రైతులు ఆందోళన చేసేవారు. కానీ ఇప్పుడు సీఎం కేసీఆర్ రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చారన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతుల బాయిలకాడ మీటర్లు పెట్టాలని కుట్ర పన్నిందన్నారు. దానకి కేసీఆర్ ఒప్పుకోలేదని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా ఐనవోలు మండలానికి సాగు నీరు అందించేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధాన్యం కొనమంటే కొనడం లేదని, బీజేపీ అంటేనే బోగస్ పార్టీ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎద్దేవా చేశారు. అలాంటి నేతలను గ్రామాల్లో నుంచి తరిమి వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాజ్యసభలో అనుభవజ్ఞులే ఎక్కువ

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్.. రిటైర్ అవుతున్న సభ్యులకు వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఫొటో దిగారు. అనంతరం సభ మొదలయ్యాక ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యసభలో మాట్లాడుతూ ఇవాళ రిటైర్ అవుతున్న వారిలో పలువురు సభ్యులు సుదీర్ఘ కాలం పార్లమెంట్‌లో ఉన్నారన్నారు. కొన్నిసార్లు అకడమిక్ నాలెడ్జ్ కంటే అనుభవమే చాలా శక్తిమంతమైనదని అన్నారు. ఈ దేశ ప్రజలకు మంచి చేసే చట్టాలు తీసుకురావడంలో లోక్‌సభ కంటే రాజ్యసభ పాత్రనే ఎక్కువని చెప్పారు. రాజ్యసభలో సభ్యులుగా పొందిన అనుభవాన్ని దేశ నలుమూలలకూ ఉపయోగపడేలా చూడాలన్నారు. రాజ్యసభ పదవీకాలం పూర్తి చేసుకున్న వివిధ పార్టీలకు చెందిన 72మంది ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ వీడ్కోలు పలికారు. వీరంతా మరోసారి సభకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. చదువు ద్వారా పొందిన జ్ఞానం కంటే అనుభవం ద్వారా వచ్చే జ్ఞానమే శక్తిమంతమైందని సభ్యులను ఉద్దేశించి మోదీ అన్నారు. సభలో ఎంతో కాలం గడిపామని, సభకు ఇచ్చినదానికంటే, సభే అందరి జీవితాలకు ఎంతో తోడ్పాటు అందించిందని మోదీ చెప్పారు. రాజ్యసభ సభ్యుడిగా పొందిన అనుభవాన్ని దేశ నలుమూలలకు తీసుకెళ్లాలని ఎంపీలకు మోదీ సూచించారు. భావి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సభలో సభ్యుల సంఖ్య తగ్గితే మిగతా వారిపై బాధ్యత మరింత పెరుగుతుందని గుర్తు చేశారు. పదవీ కాలం పూర్తయిన 72మంది సభ్యులతో మోదీ, వెంకయ్య, ఓం బిర్లా ఫొటోలు దిగారు. పార్లమెంటు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభాపక్షనేత మల్లికార్జున్ ఖర్గే సహా ఇతర పార్టీలకు చెందిన ఎంపీలను మోదీ ఆప్యాయంగా పలకరించారు. దేశవ్యాప్తంగా ఉన్న చట్టసభ్యులు అంకితభావం, మెరుగైన పనితీరు, విధానపరమైన సమగ్రతతో నడుచుకోవాలని రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు సూచించారు. చట్టాలను రూపొందించే సంస్థలకు విఘాతం కలగించకుండా ఉండాలని అన్నారు. సభ్యుల ఆందోళన కారణంగా 2017 నుంచి 35శాతం సభా సమయం వృథా అయిందని వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమకు ప్రసాదించిన గౌరవాన్ని, విశేషాధికారాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.రాజ్యసభలో వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ రద్దు చేశారు. పదవీ కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఆయా సభ్యులంతా రాజ్యసభలో ప్రసగించారు. వారు అతమఅనుభవాలను పంచుకున్నారు. రోజంతా వారి ప్రసంగాలు కొనసాగాయి. సాయంత్రం ఉపరాష్ట్రపతి నివాసంలో 72 మంది సభ్యులకు విందు ఏర్పాటుచేశారు. పదవీకాలం పూర్తికానున్న వారిలో ఏకే ఆంటోని, అంబికా సోని, పీ చిదంబరం, ఆనంద్ శర్మ, సురేశ్ ప్రభు, ప్రఫుల్ పటేల్, సుబ్రహ్మణ్యం స్వామి, ప్రసన్న ఆచార్య, సంజయ్ రౌత్, నరేశ్ గుర్జాల్, సతీష్ చంద్ర మిశ్ర, మేరీ కోమ్, స్వపన్ దాస్ గుప్తా, నరేంద్ర జాధవ్ వంటి ప్రముఖులు ఉన్నారు. తెలుగురాష్ట్రాల నుంచి సుజనాచౌదరి, టీజీ వెంకటేశ్, సురేశ్ ప్రభు, విజయసాయిరెడ్డి, డి.శ్రీనివాస్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఉన్నారు.

## లివర్ సమస్యతో చిన్నారి సతమతం

సిరిసిల్ల,మార్చి31: పేద రైతు కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. రెండున్నర ఏళ్ల బాలుడికి లివర్ మార్పిడి తప్పనిసరి అయింది. పుట్టిన ఏడాది నుంచే ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికిపోయారు. ఇప్పటివరకు సుమారు రూ. 15 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వైద్యులు లివర్ మార్పిడి తప్పనిసరి అని తేల్చి చెప్పారు. లివర్ మార్పిడికి రూ. 20.లక్షలు ఖర్చవుతుందని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన చింతలపల్లి భాస్కర్ రెడ్డి– ఝాన్సీ దంపతులకు ఇద్దరు కుమారులు.. చరణ్ రెడ్డి (8), సిద్దార్థ రెడ్డి (2) ఉన్నారు. చిన్న కొడుకు సిద్దార్థ రెడ్డి పుట్టిన ఏడాది నుంచి లివర్ సమస్యలతో బాధపడుతున్నాడు. కరీంనగర్, హైదరాబాద్‌తో పాటు పలు దవాఖానాల్లో వైద్యం చేయించిన నయం కాలేదు. ఇప్పటివరకు రూ. 15 లక్షలు ఖర్చు చేశారు. పేద రైతు కుటుంబానికి చెందిన భాస్కర్ రెడ్డి తన బిడ్డను ఆరోగ్యాన్ని బాగు చేసుకునేందుకు కొంత భూమిని అమ్మాడు. అప్పులు చేసి వైద్యం చేయించినప్పటికీ సిద్దార్థ రెడ్డికి నయం కాకపోవడంతో ఆవేదన చెందుతున్నాడు. లివర్ మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. లివర్ మార్పిడికి రూ. 20 లక్షలు అవసరం ఉంటుందని డబ్బులు ఏర్పాటు చేసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో దిక్కులు చూస్తున్నారు. మంత్రి కేటీఆర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. మా కొడుకు లివర్ మార్పిడికి సాయం చేసి ఆదుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## బాల్క సుమన్ బెదిరింపులకు భయపడం

### తెలంగాణకు దిక్సూచి రేవంత్:కాంగ్రెస్

హైదరాబాద్,మార్చి31: టీఆర్ఎస్ నేత బాల్కసుమన్ బెదిరిస్తే తాము బెదిరేవాళ్లం కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి సుదీర్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... టీఆర్ఎస్ నేతలు రేవంత్‌పై ఏమైనా ప్లాన్ చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని తెలిపారు. డ్రగ్స్, కరెంట్, సంక్షేమ పథకాల మీద సవాల్ విసిరినప్పటికీ అధికార పార్టీ నుంచి సమధానం లేదన్నారు. కేసీఆర్ కుటుంబానికి బాల్క సుమన్ బానిస అని వ్యాఖ్యానించారు. బాల్క సుమన్ నీ నియోజకవర్గం అభివృద్ధి పై మాట్లాడదామా... రంజిత్ రెడ్డి అవగాహనా తెచ్చుకొని మాట్లాడాలి... కాంగ్రెస్ పార్టీ పుణ్యాన మీరు ఎమ్మెల్యేలు అయ్యారు... కాంగ్రెస్ కార్యక్రమాలతో కేసీఆర్‌కు రెండు మూడు రోజులకి జ్వరం వస్తుందని సుధీర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అంటే తెలంగాణ దిక్సూచి అని టీపీసీసీ అధికార ప్రతినిధి అయోధ్య రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ, టీఆర్ఎస్ రెండు కలసి రైతులను మోసం చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు. రైతులు పండించిన పంటని కొనలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తాం అన్న రాహుల్ గాంధీని టీఆర్ఎస్ వాళ్లు ప్రశ్నిస్తారా అని మండిపడ్డారు. 'కేసీఆర్ గడిలో రెండు కుక్కలు ఉన్నాయి.. ఆ కుక్కలు రేవంత్‌పై మాట్లాడుతున్నాయి' వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల గురంచి కేసీఆర్‌ను బాల్క సుమన్ ప్రశ్నించాలన్నారు. రేవంత్ పేరు చెపితే కేసీఆర్‌కు వణుకు పుట్టి హాస్పిటల్‌కు వెళుతున్నారని అయోధ్య రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## మోడీజీ... ఆనాటి మాటలు ఏమయ్యాయి

### యూపీఏ హయాం నాటి ట్వీట్లను రీట్వీట్ పెట్రో ధరలపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి31: దేశంలో రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలపై ట్వీట్లను ప్రధాని మోదీ గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 2014కు ముందు ప్రధాని మోదీ చేసిన ట్వీట్లను రాష్ట్ర ఐటీ పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ రీట్వీట్ చేశారు. పెట్రో ధరల పెంపు విషయంలో యూపీఏ ప్రభుత్వాన్ని మోదీ ప్రశ్నించిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. యూపీఏ ప్రభుత్వం పెట్రోల్ ధరలను భారీగా పెంచడంతో కోట్లాది మందిపై తీవ్ర ప్రభావం చూపుతుందని నాడు మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని మోదీ చేసిన మరో ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. కేంద్ర వైఫల్యం వల్ల రాష్ట్రాలపై తీవ్ర భారం పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. పేదల అవసరాల పట్ల బాధ్యత లేకుండా బీజేపీ పాలిస్తోందన్నారు. బీజేపీ అధికారం కోసం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చామని బీజేపీ అబద్ధపు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మిషన్ భగీరథ పథకానికి కేంద్రం వాటా ఎంత ఉందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జీరో సహకారం అందించి ప్రచారం చేసుకోవడం ప్రధాని స్థాయికి తగదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



జగిత్యాల రూరల్ మండల చలిగల్ గ్రామానికి చెందిన ముగ్గురికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వెళ్లి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . అదే గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ లో చేరగా కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్

## పెంచిన విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్

**ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన, రాస్తారోకో**



**బుగ్గారం మార్చి 31 (ప్రజామంటలు):** పెంచిన విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్, పెట్రోల్ మరియు డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తేదీ 31.03.2022 గురువారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుగ్గారం మండల అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై అధిక భారం మోపడం చాలా భాదాకరమన్నారు. ఈ పెంచిన ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు బ్రతకడమే బారమవుతున్నదని, పోటీపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజల పక్షాన పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, నగునూరి రామగౌడ్, రామగౌడ్, బిర్పూర్ తిరుపతి, వెంకన్న, గుగ్గిళ్ల చంద్రయ్య, కాంతయ్య, వంతడ్పుల చారి, గంగపూర్ సుభాష్, రేంటం శ్రీధర్, చంద్ పాషా, గజ్జెల రాజు, గొల్లపెల్లి తిరుపతి, వేముల సత్తయ్య, నరేష్, కొడిమ్యాల రాజన్న, హైమద్, నగునూరి వెంకన్న, పోనకంటి కైలాసం, నక్క శంకర్, బిర్పూర్ శ్రీనివాస్, చిట్ల సంతోష్, ఉడుత తిరుపతి, రెహ్మాత్ ఖాన్, కొమ్మినేని మనోజ్, బిర్పూర్ నరేష్, నంది తిరుపతి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 131 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అనారోగ్యం బారినపడి మెరుగైన చికిత్స చేయించుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నవారికి మంజూరైన చెక్కులను మంత్రి గంగుల కమలకర్ పంపిణీ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన 50 లక్షల 41 వేల 500 విలువ గల 131 చెక్కులను మంత్రి మీ సేవా కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ స్థానికంగా బాధితులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.... సీఎం సహాయనిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్బంధులా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు నాయకులు చల్ల హరిశంకర్, నాంపెల్లి శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, సుంకిశాల సంపత్ రావు పాల్గొన్నారు.

## అక్కడ మోడీ - ఇక్కడ కేసీఆర్

**ఇద్దరు తోడు దొంగలే**



**ఇల్లంతకుంట మార్చి31 (ప్రజామంటలు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈ ఆఫీస్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మీకు దమ్ము ధైర్యం ఉంటే ఎంఐఎం అడ్డాలో పాతబస్తీలో 1000 కోట్ల పైచిలుకు విద్యుత్ బకాయిలు ఉన్నాయి అట్టి బకాయిలను వెంటనే వసూలు చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఎంఐఎం అంటే నీకు లాగు తడుస్తుంది. కానీ పేద ప్రజల పైన అధిక భారం మోపడం నీకు సబబు కాదని మండిపడ్డారు. అక్కడ మోడీ ఇక్కడ కేసిఆర్ ఇద్దరు తోడు దొంగలు కలిసి సామాన్య ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారని ఇకనైనా జ్ఞానోదయం కలిగి పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని లేనియెడల అధికారపార్టీ ఎమ్మెల్యేలు మినిస్టర్ లను ముఖ్యమంత్రిని కూడా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల వెంకట్ బీసీ సెల్ అధ్యక్షులు తాట్ల వీరేశం రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముత్యాల మల్లారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జుట్టు లగేజ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి. జమాల్ మండల ఉపాధ్యక్షులు గూడా నరేందర్ రెడ్డి మండల కార్యదర్శి నేత బాబు మండల యూత్ నాయకులు అక్కినపల్లి సురేష్ మండల నాయకులు కొట్టిపల్లి పరుశరాములు, సుధగోని తిరుపతి గౌడ్, గాలిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంజూర్ అలీ, రేపాక గ్రామ శాఖ అధ్యక్షులు దయాసాగర్, కుమార్ రెడ్డి కిష్టయ్య, రాజయ్య, బాబు, నరేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలతో పెరుగుతున్న ధరలపై

**మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**



కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు): పెట్రోల్, గ్యాస్, డీజిల్, విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ ఏఐసిసి, పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరై, మొదట వంటగ్యాస్ సిలిండర్లకు పూలమాలలు వేసి, పూజలు చేసి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసే పరిస్థితుల్లో లేదు, వారి బాధలపై మాట్లాడే పరిస్థితిలో లేదు, వారి గోడు వినే పరిస్థితుల్లో లేదు, అధిక ధరలతో ప్రజలకు భారం పెంచుకుంటూ పోతున్నారు, ఈ ప్రభుత్వాలు అణచివేత ద్వారా ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నాడు 300 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు వెయ్యి రూపాయలు దాటిపోతే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలు ఏం సమాధానం చెబుతారని అడుగుతున్నాం. ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ ధర ఎంతుంది ఈరోజు బిజెపి ప్రభుత్వం హయాంలో గ్యాస్ సిలిండర్ ధర ఎంతుందో ప్రజలకు తెలియజేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. రోజు రోజుకు రూపాయి, రెండు రూపాయలు వంతుగా మత్తు ఇంజక్షన్ ఇచ్చినట్లుగా పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతున్నా, వంద రూపాయలు దాటుతుందని అనుకున్న పెట్రోల్ 120 రూపాయలు దాటే పరిస్థితుల్లో ఉన్న ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు చీమకుట్టినట్లు కూడా వ్యవహరించడం లేదు. ప్రజల జేబుల నుండి డబ్బులను నేరుగా లక్షల కోట్ల రూపాయలను పేద ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నది సరిపోదని, 70 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెలకొల్పబడిన ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని అమ్ముతున్నారు. ఈ రోజు దేశంలో విభజించు పాలించు అనే లెక్కన ఓట్లు దండుకోవడం అధికారంలోకి రావడం తప్పు, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ కరెంట్ చార్జీలు పెంచుకుంటూ పోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆలోచించాల్సిన గా కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు క్రూడ్ ఆయిల్ ధరలు పెట్రోల్ ధరలు ఈ ప్రభుత్వ హయాంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెట్రోల్ ధరలు ఏ విధంగా తక్కువగా ఉన్నాయో గమనించి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పకపోతే రాబోయే కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు బ్రతికే పరిస్థితులు ఉండబోవని ప్రజలు గమనించాల్సిందిగా కోరుతూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రతి పౌరున్ని జాగ్రత్త పరుస్తుంది డప్పు కొట్టి చైతన్యపరుస్తుంది అన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బల్మూర్ వెంకట్ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం మాట్లాడుతూకేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పది రోజుల్లో తొమ్మిదిసార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం జరిగింది, పేద మహిళలు కట్టెల పొయ్యిలో వంట చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రతి పేద మహిళలకు ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేస్తే, నేడు ఈ మోడీ ప్రభుత్వం సిలిండర్ ధరలను విపరీతంగా పెంచి పేద మహిళలను మళ్ళీ కష్ట పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నత వర్గాల వారు సిలిండర్లపై సబ్సిడీని వదులుకోవాలని ప్రకటనలు చేసిన మోడీ నేడు సబ్సిడీ కూడా రాకుండా చేసి, కాంగ్రెస్ పాలనలో 450 రూపాయలు ఉన్న సిలిండర్ పై సబ్సిడీ కి మంగళం పాడి, నేడు అమాంతంగా వెయ్యి రూ.ల కు పైగా వసూలు చేస్తూ పేద ప్రజల సొమ్మును ధనవంతులకు కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ధరలను తక్షణమే తగ్గించడంతో పాటు, మధ్య తరగతి దిగువన ఉన్నవారికి, నిరుపేద ప్రజలకు ఉచితంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, చెర్ల పద్మ, భారతమ్మ, సుజాత, జ్యోతి, పద్మ, పుష్పలత, స్వప్న, రజిత, సుశీల, వందన, శివలీల, ప్రమీల, కవిత, రాధ, యనమల మంజుల, శబానా మమ్మద్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి అంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, మల్యాల సుజిత్ కుమార్ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,సయ్యద్ అఖిల్, నాగి శేఖర్, బొబ్బిలి విక్టర్, గడ్డం విలాస్ రెడ్డి, కుర్ర పోచయ్య ,కొరవి అరుణ్ కుమార్, దికొండ శేఖర్, దండి రవీందర్, ఎండి చాంద్, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ రెడ్డి , సలీమ్ ఉద్దీన్, బాల బద్రి శంకర్, శహెన్ షా, పోరండ్ల రమేష్, నాగుల సతీష్, జి.డి. రమేష్, ఎస్. డి. అజ్మత్, కాద శంకర్, రామిడి తిరుపతి, హాజీ, ఇర్ఫాన్, ఆశిక్ పాష, మొసళ్ల రామ్ రెడ్డి, కలీం, కీర్తి కుమార్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి గౌడ్, జీలకర్ర రమేష్, ఎర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలి



**కరీంనగర్, మార్చి 31( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కరెంట్ చార్జీలు పెంచి నందుకు నిరసనగా కరీంనగర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ కమాన్ చౌరస్తాలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్బహించడం జరిగినది. ఈసందర్భంగా కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతు టి ఆర్ ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కరెంట్ చార్జీలను పెంచడం సిగ్గుచేటైన విషయం పెదప్రజానికానికి పెనుభారంగా చార్జీలను పెంచడం ముఖ్యమంత్రి, ఆయన ప్రభుత్వ అసమర్థతకు ఓ నిదర్శనం. యూనిట్ ఒకంటికి. 0.50.పైసలు పెంచడం అన్యాయం పేదలపై భారం మోపకుండ, కరెంట్ వ్యవస్థలో ఉన్న లోపాలను లోసుగులను సరిదిద్దవలసిన అవసరం ఉండే నష్టాలు జరుగుతున్న వాటిని, లోపాలను గుర్తించి సరిదిద్ద కుండ దాన్ని విస్మరించి చార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. ఇప్పటికే గృహావసరాలకు కొత్త కనెక్షన్ తీసుకుంటే అధిక లోడ్ పేరుతో అడ్డగోలు చార్జీలు వసూలు చేస్తున్నారు. పేద ప్రజల నడ్డి విరుస్తున్నారు. కరెంట్ కష్టాలే ఉండవన్న ముఖ్యమంత్రి కరెంట్ కోతలతో రైతులు కష్టాలు ఎదురుకొంటున్నారు. వ్యవసాయానికి 24.గం ఉచిత కరెంట్ అన్నారు ఇప్పుడు కనీసం 18.గం. కూడ కరెంట్ ఉండడం లేదు. కరెంట్ లేక నిరందక చివరి గడియాల్లో కోతకొచ్చే పొలాలు ఎండిపోతున్నవి, రైతులందరు అన్నమో రామచంద్ర అంటున్నారు. గృహాహా వస రాలకు కూడ కోతలు విధిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నవి పెరిగిన కరెంట్ ఛార్జీలతో ప్రజల బ్రతుకులు గాలిలో దీపంలా తయారు ఐనవి, ఇప్పటికైనా పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని కరీంనగర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, ఎలిమెల్ల కిషన్, సందబోయిన రాజేశం, ఎర్రవెల్లి రవిధర్, రొడ్డ శ్రీనివాస్, ఎస్ కె హైమద్, చేవూరి నరసింహాచారి, ఎర్రవెల్లి వినీత్, మిట్టపెల్లి శ్రీనివాస్, అందే లక్ష్మణ్, గౌరిశెట్టి సురేష్, మేకల రాయమల్లు, దయ్యాల శ్రీనివాస్, పుల్కం రాయమల్లు పాల్గొన్నారు.

## డాక్టర్ అర్చన శర్మ ఆత్మహత్య బాధ్యులను శిక్షించాలి

**గాంధీ ఆసుపత్రి వైద్యుల డిమాండ్**

**టీజీజీడీఏ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ప్రదర్శన**



**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** రాజస్థాన్‌కు చెందిన గైనకాలజిస్ట్ డా. అర్చన శర్మ ఆత్మహత్య ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గాంధీ ఆసుపత్రి వైద్యులు డిమాండ్ చేశారు. డాక్టర్ అర్చన శర్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ గురువారం తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు క్యాండిల్స్ వెలిగించి, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీజీడీఏ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ లు డా. ఎస్. రాజేశ్వర్ రావు, డా. భూపేందర్ రాథోడ్ లు మాట్లాడుతూ....రాజస్థాన్ కు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ అర్చన శర్మ ఓ మహిళకు డెలివరీ చేసిన సమయంలో అనారోగ్య సమస్యలతో పేషంట్ చనిపోయిందని, కాని ఆమె బంధువుల దాడి చేయడంతో పాటు పోలీసులు అక్రమంగా డాక్టర్ పై 302, 340 సెక్షన్లపై కేసు నమోదు చేశారని, దాంతో తీవ్ర మనస్థాపంతో అర్చన శర్మ అదే ఆసుపత్రిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి సుప్రీం కోర్టు రూలింగ్ ప్రకారం పూర్తి స్థాయి విచారణ చేసిన తర్వాతే కేసులు నమోదు చేయాలని కాని రాజస్థాన్ పోలీసుల అత్యుత్సాహంతో విచారణ లేకుండానే వెంటనే కేసులు పెట్టడంతోనే డాక్టర్ సూసైడ్ చేసుకున్నారని, డాక్టర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డా. ఎస్. రాజేశ్వర్ రావు, డా. భూపేందర్ రాథోడ్ లు డిమాండ్ చేశారు. డాక్టర్లపై వేధింపులు తన చావుతోనైన ఆగాలని ఆమె సూసైడ్ నోట్ లో రాశారని, ఇది చాలా బాధకరమన్నారు. క్యాండిల్స్ ప్రదర్శనలో గాంధీ వైద్యులు శ్వేత, సుచేత, వంశీప్రియ, స్వాతి, భన్సీలాల్, రవినాయక్, శ్రీకాంత్, దేవోజీ, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో....

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో టి.పి.సి.సి. పిలుపు మేరకు ప్రజలపై అధిక భారం మోపుతున్న పెట్రోల్,డీజిల్, వంట నూనె, సిలెండర్ విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మెయిన్ రోడ్ పై ధర్నా నిర్వహించారు. రహదారిపై బైక్ ను తాడుతో కట్టి లాగుతూ నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్య నారాయణ, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోగ్రాభి, వాసం అజయ్, ముహమ్మద్ ముజిబిత్,నజ్జు భాయ్,గడెల అశోక్, రాజేష్, ముహమ్మద్ ఫక్రుద్దిన్, అయుబ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### కథలాపూర్ లో...

మండలంలోని పోతారం ఎంపిటిసి, మండల మహి అధ్యక్షురాలు పులి శిరీష ఆధ్వర్యంలో పి.సి.సి పిలుపు మేరకు మహిళలతో కలిసి గ్రామంలో సిలెండర్ బండలకు దండలు వేసి నిరసన తెలిపారు. పెరిగిన సిలెండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజమణి, లక్ష్మీ, దేవక్క, రాజగంగు, నర్మద, కల్యాణీ, మానస, సాయమ్మ, లక్ష్మీ, హేమ, లక్ష్మీ, మంజుల, గంగరాజు, లింగవ్వ,రాజు,లక్ష్మీ,జల, గంగు,జ్యోతి,భారత తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అచ్చేధిన్ తెస్తానని

**మోడీ ధరలు పెంచి ప్రజలకు సచ్చేదిన్ తెచ్చారు**



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** టీపీసీసీ పిలుపు మేరకు మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా నెహ్రూ పార్క్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి, జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల అనిత మాట్లాడుతూ.... దేశానికి అచ్చేధిన్ తెస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ సచ్చేదిన్ తెచ్చిండు అని ఎద్దేవా చేశారు. అధాని, అంబానీ లకు మోడీ దేశాన్ని అమ్ముతున్నారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన పేదల ఆదాయం పెరుగలేదని, ధరలు పెంపుతో సతమతమవుతున్న సామాన్యుడిపై కేంద్రం గ్యాస్ బాంబు పేల్చిందని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కాగానే గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి నడ్డివిరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వడ్లకొండ వంగాల మల్లారెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, సేవాదల్ రాష్ట్ర ఆర్గనేజర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, కట్ట కృష్ణ, బడికె కృష్ణ స్వామి, పట్టురి శ్రీనివాస్, కాముని శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, బచ్చన్నపేట మండల అధ్యక్షురాలు వేణు వందన, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి నిర్మల, జిల్లా కార్యదర్శి పద్మ మంజుల, సలేంద్ర మహేశ్వరి, దరవత్ లక్ష్మీ, కుకట్ల సుజాత, బాల మైసయ్య, ముక్కెర యాదగిరి, అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, యాసిన్, యసారపు పరుశురాములు, చింతకింది వేణు, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశ్, ఆనంద్ నాయక్, మాజిద్ మీర్జా, పులిగిల్లా శివ, కడకంచి కొమురయ్య, కోటపెల్లి రాజిరెడ్డి, పిడుగు సుదర్శన్ పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రూ. 1,40,000 విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను వారింటికి వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.



జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తల్లి మరణించడంతో ఆయనను పరామర్శించి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ. వెంట ఉన్న ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య, కొయ్యడ మల్లేష్

## మహిళల్లో రక్తహీనత నివారణకు కృషి చేయాలి.

**సిడిపిఓ వీరలక్ష్మి**



**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** మహిళల్లో రక్తహీనత నివారణకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని ఐసిడిఎస్ జగిత్యాల సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లింగంపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సామూహిక శ్రీమంతాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ మహిళల్లో ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్ లపై ఉందన్నారు. రక్తహీనత నివారణకు తీసుకోవలసిన పోషకాహారం ఇతర జాగ్రత్తల గురించి వివరించారు. గర్భవతులు, బాలింతలు తమకు అందుబాటులో ఉండే పోషకాహారాన్ని విరివిగా తీసుకోవాలని సూచించారు. గర్భవతులు అదనపు ఆహారంతో పాటు ప్రతి రోజూ రెండు గంటలు విశ్రాంతి తీసుకోవాలని, ఐరన్ మాత్రలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవితా రాణి, అంగన్వాడీ టీచర్లు విజ్ఞాని, అంజలి, సంధ్యారాణి గ్రామ ప్రజలు



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్



దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా మానకొండూర్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీంద్ర చారీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ సిలిండర్లకు పూలమాలలు వేసి చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

# ప్రజలను వంచిస్తున్న మోడీ పాలన !

ప్రభుత్వం అంటే పన్నులు వేయడం..ప్రజలను దోచుకోవడం..వారికి తాయిలాలు పంచడం అన్న విధంగా పాలకుల తీరు ఉంటోంది. జాతీయ పార్టీలయినా, ప్రాంతీయ పార్టీలకైనా ప్రజల సమగ్ర అభివృద్ధి పట్టడం లేదు. ఆర్థికమాంద్యంతో అతలాకుతలతం అవుతున్న శ్రీలంక అనుభవాలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ప్రజలు గగ్గోలు పెడుతున్నా పెట్రో ధరలు వరుసగా పెరుగుతూనే ఉన్నాయి. పెట్రో,గ్యాస్ ధరల కారణంగగా నిత్యవాసర ధరలు స్వారీ చేస్తున్నాయి. వంటనూనెల ధరలు కూడా ప్రజలకు మంట పెడుతు న్నాయి. ధరల పెరుగుదలతో ప్రజలు ఆందోళన చెందుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ గురించి గొప్పలు చెబుతూ సోషల్ మీడియాలో ఊదరగొడుతున్న బిజెపి వాళ్లు పెట్రో ఛార్జీలపై నోరు మెదపడం లేదు. ఎన్నో పనులను సునాయసంగగా చేస్తున్నారని..ఆయనో దివ్యపురుషుడని మోడీ గురించి ప్రచారం చేస్తున్న వారు పెరుగుతున్న ధరలపై నోరువిప్పడం లేదు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ అంటే ధరలతో దాడి అని ప్రజలకు అర్థం అయ్యింది. పెట్రో ధరలతో అన్ని రకాల వస్తువులపై ధరలు పెరుగుతాయన్న విషయాన్ని గుర్తించడం లేదు. గతంలో యూపిఎ హయాంలో పెట్రో ధరల పెంపును విమర్శించిన మోడీ ఇప్పుడు తాను చేస్తున్నదేమిటో గుర్తించడం లేదు. ఇక బిజెపి నేతలు ధరలపై ఎక్కడా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం లేదు. పెట్రో ధరలపై విధిస్తున్న సుంకాలను ఎందుకు తగ్గించడం లేదో చెప్పడం లేదు. అన్నింటికి మించి పార్లమెంటులో చర్చ చేయడం లేదు. పార్లమెంటులో విపక్షాల ఆందోళన లను పెద్దగా లెక్క చేయడం లేదు. రాజ్యసభలో 72మంది సభ్యులు పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోడీ..దేశంలో విపత్కర పరిస్థితులపై చర్చించాలని అనుకోవడం లేదు. కనీసం లోక్‌సభలో ఓ ప్రకటన కూడా చేయలేదు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా గురువారం ఢిల్లీలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. గత 10 రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలను 9 సార్లు పెంచారని, పెరుగుతున్న ధరలను అదుపులోకి తీసుకురావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అధిర్ రంజన్ చౌదరి, మల్లికార్జున్ ఖర్గే, అభిషేక్ సింఘ్వీలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయని తాము ముందే చెప్పామని కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి అన్నారు. ఇంధనం,ఎల్‌పీజీ ధరల పెంపునకు వ్యతిరేకంగా గురువారం రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. ఇంధన ధరలను తగ్గించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. పెట్రో ధరలను తగ్గించేందుకు అవసరమైన చర్యల గురించి చర్చించాలన్న ఆలోచన చేయడంలేదని వారు మండిపడ్డారు. పరిస్థితులను చర్చించి ప్రజలకు ఏ విధంగా అండగా ఉండాలో చెప్ప లేకపోతున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగు తున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు ప్రధాని మోడీ లోక్‌సభలో కానరావడం లేదు. సభకు హాజరవు తున్న అధికార బిజెపి ఎంపిలు, మంత్రులు కూడా చర్చకు ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుం టున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై చర్చించాలన్న డిమాండ్ చేయడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న విషయాన్ని మరచిపోయారు. ప్రజలు, విపక్షనేతల ఆందోళనలను అధికార బిజెపి



పట్టించుకోలేకపోతున్నది. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న తీరు ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు, నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీల ధరలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే వీటిని భరించే శక్తిని ప్రజలు కోల్పోయారు. ఉక్రెయిన్ యుద్ధంతో అక్కడి నుంచి వంటనూనెల దిగుమతులు తగ్గాయని చెబుతూ వంట నూనెల ధరలు విపరీతంగా పెంచేశారు. దేశంలో రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలపై ట్వీట్లను ప్రధాని మోదీ గుర్తుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 2014కు ముందు ప్రధాని మోదీ చేసిన ట్వీట్లను కేటీఆర్ రీట్వీట్ చేశారు. పెట్రో ధరల పెంపు విషయంలో యూపీఏ ప్రభుత్వాన్ని మోదీ ప్రశ్నించిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. యూపీఏ ప్రభుత్వం పెట్రోల్ ధరలను భారీగా పెంచడంతో కోట్లాది మందిపై తీవ్ర ప్రభావం చూపుతుందని నాడు మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తాము అధికారం లోకి వచ్చినప్పటి నుంచే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని మోదీ చేసిన మరో ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. కేంద్ర వైఫల్యం వల్ల రాష్ట్రాలపై తీవ్ర భారం పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. అయితే తెలంగాణ,ఎపిల్లో విద్యుత్ ఛార్జీల వల్ల సామాన్యు లకు భారంగా మారిందన్న విషయం కెటిఆర్ మరిచారు. దీనిపైనా కెటిఆర్ చర్చించాల్సి ఉంది. నిజానికి కరోనాతో గత రెండేళ్లగా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ ఉపాధి పోయింది. బతకడమే భారంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం పెట్రో,గగ్యాస్ దరలను పెంచితే, రాష్ట్రాలు విద్యుత్ ఛార్జీలతో షాక్ ఇస్తున్నాయి. ప్రజలు వీటిపై తిరుగుబాటు చేయాలి. ఇంకా వీరి జెండాలను మోస్తూ.. తాయిలాలకు లొంగి ప్రచారాలు చేయడం మానాలి. ఎక్కడిక్కడ ధరలపై పాలకులను,పాలక పార్టీ నేతలను నిలదీయాలి. పేదల అవసరాల పట్ల బాధ్యత లేకుండా బీజేపీతో పాటు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు పాలిస్తున్నాయి. మోడీ నాయకత్వంలోని బీజేపీ అధికారంకోసం అహంకార పూరితంగా వ్యవహరిస్తోంది. విద్యుత్, పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ నేతలు సమస్యలపై పెద్దగా చర్చకు పూను కోవడంలేదు. ప్రజలు అధికారం కట్టబెడితేనే తాము పదవుల్లో ఉన్నామన్న విషయాన్ని మరిచారు. ఇంత కన్నా దారుణం ఉండదు. పార్లమెంటులో ప్రజల సమస్యలపై సమగ్రంగా చర్చించాలి. చర్చకు ఎజెండా ఖరారుచేయాలి. పెట్రో ధరలను పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. తమకు అధికారం ఉందన్న అహంకారంతో పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలకు జీవనం భారంగా మారుతోంది. ఇష్టం వచ్చి నట్లుగా ప్రజాధనాన్ని లూటీచేసే విధానం పోవాలి. పాలకులంటే ఎక్కడి నుంచో దిగివచ్చినట్లుగా భావిస్తే గుణపాఠం తప్పదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# పుత్రోత్సాహం

"పెరట్లోని చెట్టు వైద్యానికి పనికిరాదు అన్నట్టు "ఊరందరికీ చదువు చెప్పిన సుబ్బయ్య మాత్రం ఎందుకో తన కొడుకును తీర్చి దిద్దలేక పోయాడు అని ఊరంతా గుసగుసలాడుతూ ఉంటారు. ఆ పల్లెలో ప్రతి గడపలో ఆయన దగ్గర చదువుకొన్న వాళ్ళే . ఒక వైపు పగలంతా బడిలో పాఠాలు చెప్పే అయన సాయంత్రం ఇంటికి రాగానే విశ్రాంతి తీసుకోకుండా అక్కడి విద్యార్థులకు ట్యూషను చెప్పేవాడు అదికూడా ఏమి ఆశించకుండ . భార్య పురిటి బిడ్డను తనకొదిలేసి లోకాన్ని విడిచినప్పుడు ఆమె వెళ్లిపోయిందన్న భాదను కంటి గడప దాటనీకుండా బిడ్డను అల్లారు ముద్దుగా పెంచాడు . అయన పొద్దున్నే బడికి వెళు తుంటే కొడుకు శ్రీధర్ మాత్రం 'నాన్న మీరు వెళ్ళండి నేను మీ వెంటే వచ్చేస్తాను 'అనగానే నమ్మి కదిలేవాడు కానీ బడి గుమ్మం కేసి ఎంత చూసినా వచ్చేవాడు కాదు .

సాయంత్రం చదువుకొమ్మని పుస్తకం చేతికిస్తే పేపరుపై పిచ్చి పిచ్చి బొమ్మలు గీసేవాడు. రాత్రుళ్ళు నిద్ర పోకుండా వాటికి రంగులు అద్దే వాడు.చదువు మధ్యలోనే ఆపేసి అదేదో ఆర్ట్ డిజైనింగ్ అని సినిమాల్లో బొమ్మలు వేస్తున్నాడు అని ఊరంతా చిన్న చిన్నగా అంటుటారు. అంతేకాదు ఆయనకు ఎదురుపడిన ప్రతిఒక్కరూ నాకొడుకు సాఫ్ట్ వేర్ ఇంజనీరు నెలకు ఇంత జీతం అని చెబుతాను చివరన మీ అబ్బాయి



వుండాలే ఇప్పుడు ఏం చేస్తున్నాడు అని అడగటం ఆయనకు పరిపాటిగా మారిపోయింది. కానీ ఒకటి మాత్రం నిజం తన పెంపకం మాత్రం ఆయనకు చాలా నమ్మకం.

విధినిర్వహణలో కూడా అంతే పిల్లలు ఒక మార్కు తక్కువ తెచ్చుకున్నా ఏమీ అనేవాడుకాదు కానీ వారి ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనపడినా ఊరుకొనేవాడు కాదు. తన కొడుకును గురించి ఎందరు తన పక్కన ఎంత మాట్లాడుకున్న 'అన్నింటికీ మౌనమే సమాధానం చెబుతుంది 'అని వెళ్ళిపోయేవారు. ఒక రోజు ఊరిమధ్యలో ఉన్న కనకమ్మ గుడిసెలోనుంచి విపరీతంగా మంటలు ఎగసిపడ్డాయి . ఆ మంటల్లో అంతా బుగ్గి ఐపోయింది ,తన ఒక్కగానొక్క మనుమరాలు చిట్టి శరీరమంతా కాలిపోయి విపరీతమైన నొప్పులతో ఏడుస్తూ వుంది .ఒక వైపు ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పుతోంది మరోవైపు ఎవరో చేసిన ఫోన్ అందుకున్న అంబులెన్సు కుయ్ ...కుయ్ మంటూ అక్కడకు చేరుకొంది.వెంటనే దగ్గరలోని ఆసుపత్రిలో వాళ్ళు ప్రథమ చికిత్స చేసి ఇక్కడ మెరుగైన సౌకర్యాలు లేనందున హైదరాబాద్ తీసుకుపొమ్మని సలహా ఇచ్చిఒక మంచి అంబులెన్స్ సిద్ధంచేశారు.

బిక్కుబిక్కుమంటూ పిల్లను తీసుకొని కనకమ్మ ,ఆమె కూతురు పాపను ఆసుపత్రికి తీసుకెళ్లారు.రెక్కడితేకానీ డొక్కాడని మధ్యతరగతి జీవితం వాళ్ళది.ఇక చిన్న హెూటల్ పెట్టుకొని పూటను లాగిస్తున్నారు.ఊరంతా ఈ విషయం దవానలంలా వ్యాపించింది.ఒక రోజు తరువాత కనకమ్మ ఒకటే ఊరికి వచ్చింది."పిల్లకు అదేదో ప్లాస్టిక్ సర్జరీ చేయాలంట దండిగా అడుగుతున్నారు.అంత డబ్బు నాదగ్గర లేదు ,ఎవరైనా సాయం చేయండి,చచ్చి మీ కడుపున పుడతానంటూ "తన ఆవేదన వెళ్ళ బెట్టుకుంది.ఎవరూ అంత పెద్దమొత్తం సాయం చేయడానికి రాలేదు.

మనసు చలించిన సుబ్బయ్య మాత్రం తను ఓనమాలు నేర్పుతున్న బిడ్డను ఒకసారి చూసి వద్దమనుకొని పట్నంలో ఉన్న తన కొడుకు వస్తున్నట్టు కబురు పెట్టి ఉదయాన్నే బస్సెక్కి దిగేసరికి తీసుకెళ్లడానికి కొడుకు సిద్ధంగా ఒక కారుతో అక్కడ ఉన్నాడు. ప్రయాణంలో విషయమంతా విపులంగా చెప్పగానే" నాన్న నువ్వు టిఫిన్ చేసి ఆసుపత్రికి వేళ్ళు నేను ఒక గంట తర్వాత అక్కడికి వస్తా" అంటూ ఆయన్ని పంపి తాను ఎక్కడికో వెళ్ళాడు

ఆసుపత్రికి చేరుకున్న సుబ్బయ్య మాస్టారు ను చూసి కనకమ్మ ఒకటే ఏడుపు"అయ్యా,చూడు దేవుడు ఎలా చిన్న చూపు చూశాడో మమ్మల్ని, ఇప్పుడే డాక్టర్ వచ్చి ఇక ఎంతకాలం ఆపరేషన్ చేయకుండా ఇలా ఉంచుకుంటారు.మీరు ఇంటికి వెళ్లి డబ్బు సమకూరినప్పుడు రండి"అంటా వెళ్లిపోయినాడు.ఒకటా ,రెండా పది లక్షలు ఎక్కడినుండి తెచ్చేది అంటూ కారుస్తున్న కన్నీళ్లు కిందికి జారేలోపు నర్స్ వచ్చి"కనకమ్మ రేపు మీ పాపకు ఆపరేషన్ ,ఇప్పుడే బిల్లు కట్టారు డాక్టర్ మీకు విషయం చెప్పామన్నారు" అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

ఎవరు కట్టారు మనవాళ్ళు కాదు అంటూ క్యాష్ కౌంటర్ వైపు వెళ్తుంటే ఎదురుగా సుబ్బయ్య మాస్టారి కొడుకు"ఏంది రా ఇది ,ఇంత డబ్బు నీకెక్కడిది" అంటూ అడిగిన సుబ్బయ్య దగ్గరకు వచ్చిన కొడుకు "నాన్న ఇప్పుడు నేను చేస్తున్న సినిమా ఒక పెద్ద హీరోది ,నేను ఆయనకు జరిగిన విషయం చెప్పి ఏదైనా చేయమని అడగ్గానే మొత్తం డబ్బు ఆయనే తన పి. ఏ ని పంపి కట్టేశారు,ఈ గొప్పతనం అంతా ఆయనదే"అంటుండగానే ఇన్నాళ్లు ఏం చేస్తున్నాడో కూడా తెలియని కొడుకు ఒక పసి పాప కష్టాన్ని అలవొక గా తీర్చడం చూసి ఎంత నిజాయితీ ఆ హీరోగారు నిన్ను నమ్మివుంటే అంత డబ్బు ఇస్తారని తన పెంపకాన్ని వమ్ముచేయనదుకు ఎప్పుడూ కొడుకును అక్కున చేర్చుకోని ఆయన గట్టిగా ఆలింగనం తో పుత్రోత్సాహం కళ్ళకు కట్టేలా,గుండెను తాకేలా చేసాడు.

ఈ విషయం ఊరంతా తెలిసి ఒక తండ్రి తన కొడుకును డబ్బు సంపాదన కోసమే పెంచకూడదని,అతనికి ఇష్టమైన రంగంలో రాణించేలా చేస్తే తనతో పాటూ సమాజంలో ఇతరులు బ్రతకడానికి ఒక వారధిగా ఉంటాడని నమ్మి, ఆ క్షణం నుండి సుబ్బయ్య గారిని చూసి నిండైన గౌరవం తో కూడిన చిరునవ్వు చిందిస్తూ,ఆయన పెంపకాన్ని ఆదర్శంగా తీసుకోవడం మొదలెట్టారు.

సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట 8639635907

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఇంటిపై దాడి

8మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ,మార్చి31:
ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికార నివాసంపై దాడికేసులో పోలీసులు ఎనిమిది మందిని అరెస్టు చేశారు. కశ్మీర్ ఫైల్స్ సినిమాలో అబద్ధాలున్నాయని సీఎం కేజ్రీవాల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేవైఎం అధ్యక్షుడు తేజస్వీ సూర్య నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు ఆయన ఇంటిముందు బుధవారం నిరసనకు దిగారు. కశ్మీర్ పండిట్లను కేజ్రీవాల్ అవమానిం చారని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికార నివాసం గేటును ధ్వంసం చేశారు. మరో గేటుపై కాషాయ రంగు చల్లారు. సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేశారు. సెక్యూరిటీ బారికేడ్లను దాటుకొని ఇంట్లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించారు. ఈ ఘటనలో పాల్గొన్న ఎనిమిది మందిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా, ఈ వ్యవహారంపై సిట్ వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే సౌరభ్ భరద్వాజ్ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దర్యాప్తు స్వతంత్రంగా జరిగేలా చూడాలని, నిర్ణీత కాలవ్యవధిలోపు విచారణ ముగిసేలా ఆదేశించాలని కోరారు. వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వం వహించిన కశ్మీర్ ఫైల్స్ సినిమాపై కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో మాట్లాడిన విషయం తెలిసిందే. సినిమాలో పండిట్లను తరిమేసినట్లు, ఊచకోత కోసినట్లు చూపించడం అబద్ధమని వ్యాఖ్యానించారు. అలాగే ఈ చిత్రానికి బీజేపీ చేస్తున్న ప్రచారంపై కూడా సీఎం విమర్శలు గుప్పించారు.

# శత వసంతాల భారత జాతీయ పతాకం

## 1921 మార్చి 31... వెంకయ్య జాతీయ జెండా రూపొందించిన దినం

భారతదేశంతో బాటు ప్రపంచంలోని చాలా దేశాల జాతీయ పతాకాలు మూడు రంగులవే. భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. గాంధీజీ కోరిక మేరకు 1921 మార్చి 31న వెంకయ్య జాతీయ జెండాకు రూప కల్పన చేశారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు.

మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహెూర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు.

1899 - 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.

1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, మార్చి 31న ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు.

"మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని



చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం.

1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారి నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి కొద్ది రోజుల ముందు, 1947 జులై 22న న జరిగిన రాజ్యాంగ అసెంబ్లీ సమావేశంలో భారత జాతీయ పతాకాన్ని ఇప్పుడు ఉన్న రూపంలో స్వీకరించారు. స్వతంత్ర భారతదేశ జాతీయపతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయపతాకంగా ఉద్వేగభరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హెూమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు.

1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది.

తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు.

అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది. 1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు 'త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు.

ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## కొనసాగిన భట్టి పాదయాత్ర

సిలిండర్‌కు దండవేసి మహిళల నిరసనలు

ఖమ్మం,మార్చి31: ఖమ్మం జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగుతోంది. ఇదే సందర్భంగా ఆయన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని చింతకాని మండలం పాతర్లపాడులో కాంగ్రెస్ నేత పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్నరీతిలో నిరసన తెలిపారు. మహిళలు గ్యాస్ సిలిండర్లకు దండలు వేసి చావు డప్పు మోగిస్తూ నిరసనను తెలియజేశారు.

### 57 ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్లు: హరీష్ రావు

సిద్దిపేట,మార్చి31:ఏప్రిల్ నెలలో 57 ఏండ్లు నిండి అర్హులైన వారందరికి కొత్త పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. కొత్తగా ఇచ్చే పెన్షన్లను మే 1 నుంచి లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే నిమిత్తం గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..వచ్చే వారం రోజుల్లోగా అభయ హస్తం లబ్దిదారులకు సంబంధించిన డబ్బులను ప్రభుత్వం మిత్తితో సహా చెల్లించనుందని మంత్రి తెలిపారు. అలాగే ఉగాది పండుగ తర్వాత సొంత జాగాలో ఇండ్ల నిర్మాణం చేసుకునే లబ్దిదారులకు మూడు కిస్తీల కింద ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## త్వరలో నీట్ షెడ్యూల్ విడుదల

ఎప్రిల్ 2 నుంచి ప్రారంభం కానున్న ప్రక్రియ

న్యూఢిల్లీ,మార్చి31: దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ 2022షెడ్యూల్ త్వరలో విడుదలకానుంది. ప్రవేశ పరీక్షను జూలై 17న నిర్వహించే అవకాశం ఉన్నదని సమాచారం. నీట్ దరఖాస్తు పక్రియ ఏప్రిల్ 2 నుంచి ప్రారంభం కానున్నాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. మే 7 వరకు అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని, కరెక్షన్స్‌కు ఐదు రోజులపాటు అవకాశం ఉంటుంద అధికారులు తెలిపారు. ఈ ఏడాది నుంచి అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితిని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఎత్తివేసిన విషయం తెలిసిందే. దీంతో 17 ఏండ్లు నిండిన, ఇంటర్‌లో సైన్స్ సబ్జక్టులు చదివినవారు నీట్ దరఖాస్తు చేసుకోచ్చు. దేశవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, ఉర్దూతోపాటు స్థానిక భాషలైన తెలుగు, తమిళం, అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మరాఠి, మలయాళం, ఒడియా, పంజాబీలో పెన్, పేపర్ విధానంలో ఈ పరీక్షను నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నేడు విడుదల చేసే అవకాశం ఉన్నది.

### పెన్షనర్ల వయోపరిమితి తగ్గింపు ఏమైంది

**సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ**

హైదరాబాద్,మార్చి31: ఆసరా పెన్షన్ల వయోపరిమితిని 57 ఏళ్లకు తగ్గిస్తున్నట్లు..టీఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ ఏమైందని అంటూ రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఇప్పటి వరకూ అమలుకు నోచుకోలేదని అన్నారు. తెలంగాణలో దాదాపు 11 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వెంటనే పెన్షన్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ ముఖ్యమంత్రిని కోరారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వ ఆర్భాటపు ప్రకటనలే తప్ప అందుకు తగ్గ కసరత్తు లేకపోవడం శోచనీయమని బండి సంజయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి ఒకే ఆసరా పెన్షన్ అని నిర్ణయించడం అన్యాయమని, అర్హతల వారందరికీ ఆసరా పెన్షన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత చర్యవల్ల దాదాపు 2 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ లేకుండా పోయిందన్నారు.

## విద్యుత్ ఛార్జీల పాపం కేంద్రానిదే

**బొగ్గు దిగమతులు, పెట్రో ధరలతోనే ఛార్జీల పెంపు**
**ఉచిత విద్యుత్‌పై కేంద్రం కుట్రచేస్తోంది**
**డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం**
**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

సూర్యాపేట,మార్చి31: తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీల పెరుగగుదలకు బాధ్యత కేంద్రానిదేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. బొగ్గు దిగుమతుల ధరలు, పెట్రో, డీజిల్ చార్జీలు పెరగడంతో పాటు.. కేంద్రం అడ్డగోలుగా పన్నులు విధించడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంచాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ విద్యుత్ ప్రాజెక్టులకు కేంద్ర సంస్థలు రుణాల నిలిపివేతపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఉచిత విద్యుత్ సరఫరాపై కూడా కేంద్రం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. 17 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా సరఫరాకు సిద్ధంగా ఉన్నామన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలో ముందు వరుసలో ఉన్న తెలంగాణాను ప్రోత్సహించాల్సిన కేంద్రం.. సవతితల్లి ప్రేమ చూపుతుందన్నారు. రాష్ట్రానికి పవర్ ÷నాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సంస్థల రుణాలను రాకుండా కేంద్రం అడ్డుకోవడం దారుణమన్నారు.




తెలంగాణపై కేంద్ర కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న నేపథ్యంలో.. తెలంగాణకు విద్యుత్ అమ్మొద్దని ఇతర సంస్థలను కేంద్రం బెదిరిస్తోందని మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఎన్ని కుట్రలు చేసినా.. కేసీఆర్ ఉన్నంత వరకు తెలంగాణ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఛార్జీల పాపం కేంద్రానిదే అని ఆయన చెప్పారు. బొగ్గు దిగుమతుల ధరలు, పెట్రో, డీజిల్ చార్జీలు పెరగడంతో పాటు.. కేంద్రం అడ్డగోలుగా పన్నులు విధించడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంచాల్సి వచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చేస్తున్న కుట్రలను తిప్పికొట్టి కేంద్రాన్ని నిలదీస్తామని మంత్రి జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అలాగే రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి తగ్గట్టుగానే సరఫరాకి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు మంత్రి జగదీశ్ రెడ్డి. 17వేల మెగా వాట్స్ పైగా విద్యుత్ డిమాండ్ వచ్చినా సరఫరాకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం చట్ట ప్రకారం పోరాటం చేస్తామన్నారు.

# వరంగల్ ఎంజీఎంలో దారుణం

## ఐసీయూలో రోగి వేళ్లను కొరుక్కుతిన్న ఎలుకలు

### ఘటనపై ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం

### వెంటనే విచారణకు ఆదేశించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మార్చి31: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది.ఆస్పత్రిలో ఓ రోగి కాలిని ఎలుక కొరికేసింది. ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగి శ్రీనివాస్ వేళ్లను ఎలుకలు కొరుక్కుతిన్నాయి. ఇంత దారుణం జరిగినా



ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోవడంలేదని రోగి బంధువులు మండిపడుతున్నారు. శ్రీనివాస్ అనే రోగి చేతులు, కాళ్ల వేళ్లను ఎలుకలు కొరుక్కుతిన్నాయి. ఐసీయూ వార్డులో ఇలాంటి ఘటన జరగడం దారుణమని రోగి బంధులు వాపోయారు. ఈ విషయం డాక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా తామేమి చేయలేమని చెబుతున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. పైప్ లైన్ ద్వారా ఎలుకలు లోపలికి వచ్చి పేషెంట్లను కొరుక్కుతింటున్నాయని వైద్య సిబ్బందే చెబుతున్నారన్నారు. ఐసీయూలో పేషెంట్లను ఎలుకలు కొరుక్కుతింటుంటే.. ఇక సాధారణ రోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. పైప్ లైన్లద్వారా ఎలుకలు వస్తున్నాయని తెలిసి కూడా చర్యలు తీసుకోకపోవడంపై ఇక్కడ వైద్యాధికారుల నిర్లక్ష్యం ఖచ్చితంగా కనిపిస్తోంది. ఈ ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సీరియస్‌గా స్పందించారు. ఈ ఘటనపై మంత్రి విచారణకు ఆదేశించారు. ఇప్పటికే ఆ రోగి చికిత్స పొందుతున్న వార్డును అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. సాయంత్రంలోగా నివేదిక వచ్చే అవకాశం ఉంది. ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. భీమారానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో గత శనివారం ఎంజీఎంలో చేరాడు. ఆదివారం తెల్లవారుజామున శ్రీనివాస్ కాలి వేలును ఎలుక కొరికేసింది. ఈ ఘటనను వైద్యుల దృష్టికి తీసుకెళ్లగా, అతనికి చికిత్స అందించారు. గురువారం ఉదయం మరోసారి శ్రీనివాస్ కాళ్లను ఎలుకలు కొరికేశాయి. దీంతో తీవ్రంగా రక్తస్రావమైంది. అప్పటికే ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్.. ఎలుకల దాడి కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. బాధిత వ్యక్తికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు స్పందించారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోగుల బంధువులు బయటి నుంచి ఆహారం తీసుకొచ్చి బెడ్ల వద్ద పడేయడం వల్లే ఎలుకల బెడద ఎక్కువైందని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

## తమిళనాట వన్నియార్ వర్గ కోటా రద్దు

**ఇది రాజ్యాంగ విరుద్ధమన్న సుప్రీం**

న్యూఢిల్లీ,మార్చి31: విద్యా, ఉద్యోగాల్లో వన్నియార్ వర్గానికి తమిళనాడు ప్రభుత్వం కేటాయించిన కోటాను సుప్రీంకోర్టు గురువారం రద్దు చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని, సమానత్వ హక్కును ఉల్లంఘించిందని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో వన్నియర్ సామాజిక వర్గానికి 10.5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గతేడాది అన్నాడిఎంకె ప్రభుత్వం చట్టం చేసింది. 'వన్నియార్ రిజర్వేషన్ చట్టం 2021' అనేది రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయ స్థానం ప్రకటించింది. గత అన్నాడిఎంకె నేతృత్వంలో చేసిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ.. మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నవంబర్ 1 విచారణ చేపట్టిన కోర్టు.. ఈ చట్టాన్ని రద్దు చేసింది. ఈ సమస్య సుప్రీంకోర్టు మెట్లెక్కగా.. మద్రాస్ హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. వెనుకబడిన వర్గాల్లో వన్నియార్లను ప్రత్యేక సమూహాలుగా పరిగణించాలనే డేటాను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొంది
త ఏడాది ఎన్నికల ముందు అన్నాడిఎంకె ప్రభుత్వం ఈ చట్టాన్ని చేయగా.. ఎన్నికల తర్వాత గెలుపొందిన డిఎంకె ప్రభుత్వం దీన్ని అమలు చేసింది. ' రాష్ట్రాలకు ప్రత్యేక రిజర్వేషన్ చేసుకునే హక్కు ఉందని కోర్టు అంగీకరించింది. అయితే ఈ చట్టం అసమగ్రంగా ఉంది. అన్నాడిఎంకె ప్రభుత్వం తొందరపాటు ఈ పని చేసింది' అని తమిళనాడు జలవనరుల శాఖ మంత్రి దురై మురుగ అన్నారు. కోర్టు చట్టాన్ని కాగా, ఈ తర్వాత ఏం చేయాలన్న దానిపై న్యాయ నిపుణులను సంప్రదిస్తామని డిఎంకె ప్రభుత్వం తెలిపింది.

### యాదాద్రి కొండపైకి ఇక బస్సుల్లోనే అనుమతి

వ్యక్తిగత వాహనాలకు నిషేధం

యాదాద్రి భువనగిరి,మార్చి31: యాదాద్రి కొండపైకి ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్లాలని ఆలయ ఈవో గీత తెలిపారు. కొండపైకి ప్రైవేటు వాహనాలను యాదాద్రి దేవస్థానం నిషేధించింది. దీంతో.. ఉచితంగా దేవస్థానం ఏర్పాటు చేసే ఆర్టీసీ బస్సుల్లోనే భక్తులను కొండపైకి తరలిస్తామని ఈవో వెల్లడించారు. శుక్రవారం నుంచే ఆర్టీసీ బస్సుల ద్వారా కొండపైకి భక్తులను తరలించనున్నారు. భక్తుల తరలింపునకు అయ్యే వ్యయాన్ని దేవస్థానమే భరిస్తుందని ఈవో స్పష్టం చేశారు. త్వరలోనే యాదాద్రి ఆలయంలో స్వామివారి నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, శాశ్వత కల్యాణం. శాశ్వత బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమంతో పాటు మొక్కు జోడు సేవలు కూడా ప్రారంభిస్తామని ఈవో తెలిపారు.

## ఇంటింటికి తాగునీరు ఇస్తున్నాం: స్పీకర్

నిజామాబాద్,మార్చి31: బాన్సువాడ యోజకవర్గంలో ఇంటింటికి తాగునీరు, గుంటగుంటకు సాగునీరు, ప్రతి పేదవారికి సొంత ఇల్లు నిర్మించాలన్నదే తన ధ్యేయమని స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. కోటగిరి మండలం హంగర్గఫారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. రూ.150 కోట్లతో నిజాంసాగర్ కాలువలను ఆధునీకరించాం. చివరి ఆయకట్టు వరకు ఉన్న ఆ-28 కాలువను రూ. 15 కోట్లతో లైనింగ్ చేయించామన్నారు. హంగర్గ ఫారంలో 40 ఇండ్లను ప్రారంభించామని, మరో 35 ఇండ్లకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలందరికి సొంతిం ఇంటి కలను నెరవేరుస్తామన్నారు.

## మంత్రిని కావాలన్న ఆశ లేదు

**జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

సంగారెడ్డి,మార్చి31: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి కావాలని లేదని ఆయన అన్నారు. సంగారెడ్డిలో పాస్టర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి పదవి ఇస్తానన్నా తాను తీసుకోనన్నారు. తాను గెలుపు.. ఓటమిని ఒకేలా చూస్తానని ఆయన స్పష్టం చేశారు. కొన్నిసార్లు ఓటమి కూడా మేలు అనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. తనది డిఫరెంట్ మైండ్, డిఫరెంట్ క్యారెక్టర్ అని ఆయన పేర్కొన్నారు. తాను



ముగ్గురు సీఎంలు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పరిపాలనా విధానంలో, రాజకీయంగా వ్యూహాల్లో భాగస్వామ్యం ఉందని అందుకనే తనకు పవర్ మీద పెద్ద ఆసక్తి లేదన్నారు. తాను గెలుపుని, ఓటమిని ఒకేలా చూస్తానన్నారు. అధికారం ఉన్నపుడు అన్నీ తెలుస్తాయని అనుకుంటామని, కానీ అధికారంలో ఉంటే కొన్నే తెలుస్తాయన్నారు. కొన్నిసార్లు అధికారం లేకపోతే ఇంకా చాలా విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమన్నారు. గెలుపు ప్రజాసేవకు ఉపయోగపడుతుందని, ఓటమి అనుభవానికి ఉపయోగ పడుతుందని అయన వేదాంతం పలికారు. ఈ రెండూ ప్రతీ నాయకుడికి అవసరమని ఆయన పేర్కొన్నారు.

# మిషన్ భగీరథకు జల్‌జీవన్ మిషన్ నిధులు

## నిధుల సక్రమ వినియోగంపై కేంద్రం ఆరా

## చడీ చప్పుడు లేకుండా విచారణ

హైదరాబాద్,మార్చి31: మిషన్ భగీరథ పథకం కింద చేపట్టిన పనులను తనిఖీ చేసేందుకు కేందప్రభుత్వ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించిందని ప్రచారం. ఈ పథకంలో పెద్దఎత్తున



అవకతవకలు చోటు చేసుకున్నట్లు వస్తున్న ఆరోపణలపై కేందప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించినట్లు పేర్కొంటు న్నారు. మిషన్ భగీరథ పథకం కింద చేపట్టిన పనుల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. మిషన్ భగీరథ పథకం కింద చేపడుతున్న పనులకు కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కింద కోట్లాది రూపాయలను కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిధులను మిషన్ భగీరథ పథకం కోసం వినియోగించుకుంటున్నప్పటికీ ఎక్కడా కూడా దీని ప్రస్తావన చర్చకు రావడం లేదు. ఎంపికి చేసిన హాబిటేషన్‌లలో వీరు చేపడుతున్న సర్వే కలకలం రేపుతోంది. జేజేయం బృందం ఎంపిక చేసిన హాబిటేషన్ పరిధిలో గల ఒక్కో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు ద్వారా నీటిసరఫరా అందుకుంటున్న కుటుంబాలను ఆరా తీస్తున్నారు. ప్రతీఇంటికి ఈ బృందం వెళ్లి తమ వద్ద ఉన్న ప్రశ్నావళి ఆధారంగా కుటుంబ యజమాని నుంచి సమాచారం సేకరిస్తోంది. ముఖ్యంగా నీటిసరఫరా, సరఫరా అవుతున్న నీటివాడకం, నీటి నాణ్యతలపై వీరు విచారణ జరుపుతున్నారు. అలాగే ట్యాంకుతో పాటు పైప్‌లైన్ బిగింపు, నల్లాల బిగింపు లాంటి పనులపై కూపీ లాగుతున్నారు. ఇలా సేకరించిన సమాచారాన్నంతా అక్కడి నుంచే జియోట్యాగింగ్‌తో అనుసంధానించి ప్రత్యేక వెబ్‌సైట్‌లోకి అప్‌లోడ్ చేస్తున్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణాలు, పైప్‌లైన్‌ల నిర్మాణాలు అలాగే నల్లాల బిగింపు, నీటిపంపిణీ లాంటి వ్యవహారాల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులున్నాయి. సంబంధిత అంశంపై చాలా రోజుల నుంచి వెల్లువెత్తుతున్న ఈ ఫిర్యాదు లపై ఎట్టకేలకు కేందప్రభుత్వం దృష్టి సారించింది. దీని కోసం జల్ జీవన్ మిషన్ అధికారులతో కేంద్రం ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాల ఆధ్వర్యంలో మిషన్ భగీరథ పనులను తనిఖీ చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రతిజిల్లాలోని కొన్ని హాబిటేషన్‌లను ఎంపిక చేసి ఆ హాబిటేషన్ లలో బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నాయి. ఈ హాబిటేషన్‌ల వారీగా చేపట్టిన తనిఖీతో పెద్దఎత్తున అవకతవకలు వెలుగు చూడవచ్చంటున్నారు. ఇదిలా ఉండగా జేజేయం అధికారులు గతవారం రోజుల నుంచి వివిధ జిల్లాల్లోని చాలా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అయితే చాలా గ్రామాల్లో అవకతవకలు జరిగినట్లు తెలుతోందని విశ్వసనీయ సమాచారం. జల్‌జీవన్ మిషన్ బృందం అత్యంత పకడ్బందీగా తనిఖీలు చేపడుతోంది. సంబంధిత అధికారులెవరికీ సమాచారం ఇవ్వకుండానే తమ వద్ద ముందుగా ఉన్న జాబితా ప్రకారం వీరు లబ్దిదారుల ఇంటికి నేరుగా వెళుతున్నారు. ఇళ్లను మాత్రమే వీరు తనిఖీ చేస్తూ అసలు వాస్తవాలను తెలుసుకుంటున్నారు. ఇలా ఇంటి యజమాని నుంచి సేకరించిన సమాచారాన్ని అక్కడికక్కడే ప్రత్యేక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఓ ఇంటి విచారణ పూర్తి కాగానే ఐదు నిమిషాల్లోనే సమాచారమంతా జల్‌జీవన్ మిషన్ యంత్రాంగానికి చేరుతోంది. మిషన్ భగీరథ పథకంపై కొద్దిరోజుల నుంచి వస్తున్న ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని విచారణ జరుపుతున్నారు.

# జూలై 5న బల్కంపేట అమ్మవారికళ్యాణం

## భక్తుల రాకకు అనుగుణంగా ఏర్పాట్లు

### తిరుమల తరహాలో లడ్డూ తయారీకి అధ్యయనం

### అధికారులతో సమీక్షించిన మంత్రి తలసాని

హైదరాబాద్,మార్చి31: ఎంతో ప్రసిద్ధి చెందిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణాన్ని ఈ సంవత్సరం జులై 5 వ తేదీన నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం బల్కంపేట అమ్మవారి ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కళ్యాణానికి నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలలు, ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అమ్మవారికి భక్తులు మొక్కుల రూపంలో సమర్పించిన బంగారంలో 2.5 కిలోల బంగారంతో అమ్మవారికి బోనం తయారు చేయించాలని, దేవాలయంలో ప్రస్తుతం ఉన్న రుద్రాక్ష మండపం చెక్క పై వెండి తొడుగులతో ఉన్నదని, దాని స్థానంలో నూతనంగా రాతి రుద్రాక్ష మండపము ఏర్పాటుచేసి బంగారు తాపడము చేయించాలని సమావేశంలో నిర్ణయించారు. అంతేకాకుండా ఆలయంలోని పోచమ్మ, నాగదేవత అమ్మవారి ఆలయ దర్వాజలు, తలుపులు, రాజగోపురం వద్ద గల దర్వాజ కు వెండి తాపడం చేయించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రస్తుతం అమ్మవారి కళ్యాణం నిర్వహించే విగ్రహం చిన్నదిగా ఉన్నదని, 5 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి సహకారంతో తమిళనాడు లోని కుంభకోణం నుండి తెప్పించనున్నట్లు కమిటీ సభ్యులు, అధికారులు తెలపగా, అమ్మవారి కళ్యాణం నాటికి పెద్దసైజు విగ్రహాన్ని తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అమ్మవారి ప్రసాదం లడ్డు ను తిరుపతి లడ్డు తరహాలో తయారు చేసి అందించే విధంగా ఒక కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది, కమిటీ సభ్యులు తిరుపతి వెళ్ళి లడ్డు తయారీ కి సంబంధించి అధ్యయనం చేసి వస్తుందని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ వివరించగా, వీలైనంత త్వరగా కమిటీ వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తిరుపతి దేవాలయ అధికారులతో తాను మాట్లాడతానని మంత్రి చెప్పారు. అత్యంత రుచికరంగా తయారు చేసి భక్తులకు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న కిచెన్ ను



కూడా అధునాతన పద్దతిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాలికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఆలయం లోపల చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులపై ప్రణాలికలను సిద్ధంచేసి అందజేయాలని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులు తమ వాహనాలను నిలిపేందుకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆలయం పక్కనే ఉన్న బోనం కాంప్లెక్స్ పక్కన ఉన్న స్థలంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో జీ?3 పద్దతిలో 40 ఫోర్ వీలర్స్, 200 టూ వీలర్ వాహనాలను పార్కింగ్ చేసే సామర్థ్యంతో పాటు, మొదటి, రెండో అంతస్తులలో కళ్యాణ మండపం, డార్మేటరీ, షాప్స్, భక్తులకు వసతి కోసం 9 గదుల నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సీఈ సీతారాములు, ఈవో అన్నపూర్ణ, దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, జోనల్ కమిషనర్ రవి కిరణ్, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, పంజాగుట్ట ట్రాఫిక్ ఏసీపీ గణేలిష్, ఎస్ ఆర్ నగర్ ఇన్ స్పెక్టర్ సైదులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ అమ్మవారి కళ్యాణాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకున్న మధుకర్

**సన్మానించిన ఎంపీ బండి సంజయ్**



**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్పంచులకు అవార్డులు అందించడం ఉంది దీనిలో భాగంగా గోవిందారం సర్పంచ్ కరండ్ల మధుకర్ కి ఈ పురస్కారం అందింది. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రేరణతో సేవా హే సంఘటాన్ పిలుపు మేరకు కారోనా విపత్కార పరిస్థితిలో కొరొనా సోకిన వారికి రెండు పూటలా నాణ్యమైన భోజనం పండ్లు మరియు మందులు ఉచితంగా అందించడమే కాకుండా వారికి మనో ధైర్యం కలిపించడం జరిగింది కారోన సోకి మరణించిన వారి పార్థివదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. దీనిని గుర్తించిన సంస్థ వారు రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్పంచిగా గుర్తించడం జరిగిందని, దీనికి గాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజాయ్ పార్లమెంట్ పరిధిలో ఉత్తమ సర్పంచ్ గా గుర్తింపు పొందినందుకు గాను కరీంనగర్ పార్లమెంట్ ఆఫీసులో మధుకర్ ను అభినందిస్తూ సత్కరించటం జరిగింది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డికి వినతి పత్రం సమర్పించిన సిఆర్పీ నాయకులు



**హుజూరాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మండలంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, స్కూల్ అసిస్టెంట్ కు సమాన వేతనం తో కూడిన 42 వేల 300 రు" ఇప్పించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా మినిమం టైం స్కేల్ ను, రవాణా భత్యం, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగులకు ఎక్స్రేషియా మరియు మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవులను ఇప్పించాలని లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఇట్టి సమస్యలపై శాసనమండలి సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఏం. రవి బాబు, ఎస్. రమేష్ మరియు రంగు దామోదర చారీ తదితర హుజురాబాద్ మండల బాధ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెట్ పోటీలకు "అయిలాపూర్ విద్యార్థిని"

**కోరుట్ల టౌన్/రూరల్ మార్చి 31 (ప్రజామంటలు):**



రాష్ట్ర స్థాయి అథ్లెట్ పోటీలకు ఐలాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, పి.ఈ.టి రాజేష్ తెలిపారు. అండర్ 18 విభాగంలో పెద్దాపూర్ గురుకులములో నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెంలో కడ మౌనిక అద్భుత ప్రతిభ కనపరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం నిర్వాహకులు తెలిపారు.రాష్ట్ర స్థాయి పథకమే లక్ష్యంగా పి.ఈ.టి. రాజేష్ ఆధ్వర్యంలో విద్యార్థిని కడ మౌనిక సాధన చేస్తున్న విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి



**తరిగొప్పుల మార్చి 31 (ప్రజామంటలు):** తరిగొప్పుల బీజేపీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశం మేరకు జనగాం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తరిగొప్పుల మండల తహసీల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మండలా అధ్యక్షుడు మాట్లాడుతూ మిగులు బడ్జెట్తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుగారు అమలుకాని హామీలతో ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఈరోజు ఈ ప్రభుత్వాన్ని నడపలేని నిస్సహాయ స్థితిలో ఒక పక్క ప్రభుత్వ భూములను వేలం వేస్తూ ఇవి చాలవన్నట్లు ఇప్పుడు పేద ప్రజలను నడ్డివిరిచే విధంగా విద్యుత్ ఛార్జీలను పెంచడం సిగ్గుమాలిన చర్య అన్నారు, వెంటనే పెంచినటువంటి విద్యుత్ చార్జీలను ఉపసంహరించు కోవాలని లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివిధ రకాల నిరసనలతో రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు అర్జుల అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరవెల్లి ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎర్రవెల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

**మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని, ఉత్సవాలను పండుగలా జరుపుకునేందుకు సంఘాలన్నీ సహకరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘాల, దళిత సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా, వారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉత్సవాలను ఉదయమే ప్రారంభించు కోవాలని అన్నారు. ఉత్సవ వేదికల వద్ద షామియానాలు, తాగునీరు, సరిపడా కూలర్ల ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు తన సొంత డబ్బులతో ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని మెటీరియల్ ఉచితంగా అందజేస్తానని మంత్రి ప్రకటించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్యామ్ ప్రసాద్ లాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డిఓ ఆనంద్ కుమార్, అదనపు డిసిపి శ్రీనివాస్, ఏ సి పి శ్రీనివాస రావు, ఎస్ సి అభివృద్ధి శాఖ అధికారి నతానియేలు, వివిధ శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కరీం "నగర" సమస్యలపై బీజేపీ కార్పొరేటర్‌ల నిరసన ప్రదర్శన



**కరీంనగర్ మార్చి 31 ( ప్రజామంటలు):** కరీంనగర్ లో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కార్పొరేటర్లు గురువారం కరీంనగర్లో మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి కార్పొరేటర్లు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని, మున్సిపల్ పాలకవర్గం కేవలం శంకుస్థాపనలు మొక్కుబడి వ్యవహారాలతో ఆర్భాటం చేస్తున్నారే తప్ప, సామాన్య ప్రజానీకానికి మేలు చేకూర్చే ఏలాంటి పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా కరీంనగర్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాల ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, కనీసం తాగునీరు అందించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉండడం దౌర్భాగ్యం అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రజల అవసరాల కోసం పని చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రజలకు మేలు చేసే విధంగా ఆలోచన చేయాలని వారు సూచించారు. పట్టణంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, రాబోయే వేసవి దృశ్య మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే స్మార్ట్ సిటీ రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయాలని, పెంచిన కరెంట్ బిల్లులు తగ్గించడానికి కౌన్సిల్ తీర్మానం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్పోరేటర్లు మర్రి భావన సతీష్, చొప్పరి జయశ్రీ, బండ సుమ రమణారెడ్డి, పెద్దపెల్లి జితేందర్, కచ్చు రవి, కోలగాని శ్రీనివాస్, దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్, లతోపాటు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మర్రి సతీష్ పాల్గొన్నారు.

## రానున్న కాలం కమ్యూనిస్టులదే




**తరిగొప్పుల మార్చి 31 (ప్రజామంటలు):** పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయిన ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా వైపు చూస్తున్నారని, రానున్న కాలం కమ్యూనిస్టులదేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సీపీఐ నర్మెట మండల పార్టీ 3వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు లేదు. కార్మికుల మెడపై కత్తి పెట్టి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని, మరో వైపు దేశాన్ని తాకట్టు పెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, రోడ్లు, రైల్వేలు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్స్, బొగ్గు, మైనింగ్, విమానాశ్రయాలు పెట్టుబడుదారుల కిచ్చి, దేశాన్ని అదోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ,మోసపూరిత వాగ్దానాలతో దేశాన్ని కలుషిత రాజకీయాలతో, ఆర్థికంగా దివాళా తీయించి దేశాన్ని అప్పుల్లో ముంచారని, ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలందరిని సమీకరించి ప్రజా సమస్యలపై పోరాటం తీవ్రంగా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశములో పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, అది సాయన్న,ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్దన్, సొప్పరి సోమయ్య, కొంపల్లి ఎల్లయ్య,తేజవత్ విజయ, పాతురి ప్రశాంత్, పద్మ,గజ్జెల్లి వెంకటయ్య, రాజు, బాణోత్ సీతారాం, బోయిన బాలస్వామి, సుదర్శనం పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

**బండారి శేఖర్**



**రామడుగు మార్చి 31 (ప్రజామంటలు):** రామడుగు మండలంలోని మోతె గ్రామంలో ఉపాధి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పనిచేసే ప్రాంతంలో కూలీలతో జిల్లా అధ్యక్షులు బండారి శేఖర్, రామడుగు మండల నాయకులు గొల్లపల్లి ప్రశాంత్ మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ఉపాధి కులీలకు సం. నికి 200 రోజులు పనులు కల్పించాలని, రోజుకు 600/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోతె గ్రామాల్లోని ఉపాధి కార్మికులకు నెల రోజుల నుండి చేసిన పనికి డబ్బులు రావడం లేదని అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎక్కువ మంది కార్మికులకు రేషన్ కార్డులు, పెన్షన్ లు లేవని అందరికి ఇవ్వాలని అన్నారు. ఇండ్ల లేని వారికి ఇండ్ల స్థలాలు, 5.50 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి లేని వారికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంద్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎవ్వరికీ ఏ సమస్య ఉన్నదో దరఖాస్తులు తీసుకొని ఒక్క తేదీ నిర్ణయం చెబుతామని ఆరోజు రామడుగు తహశీల్దార్ ఆఫీస్ కు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రశాంత్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎండుతున్న వరి పొలాలకు సాగునీరు విడుదల చేయాలి



**చిల్పూర్ మార్చ్ 31 (ప్రజామంటలు):** మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ కమీటి ఆధ్వర్యంలో ఎండుతున్న వరి పంటలను సందర్శించి అనంతరం సిపిఎం ఏరియా కమీటి సభ్యులు సాదం రమేష్ మరియు సీపీఎం గ్రామ కార్యదర్శి సాధం శ్రీనివాస్ మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం కొన్ని వేలకోట్లు రూపాయలు ప్రాజెక్టుల కోసం మరియు వాటి ఉపకాలువల కోసం బడ్జెట్ కేటాయించిన గానీ ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్నాట్లుగా ప్రభుత్వం తీరు ఉన్నది, పేరుకు మాత్రం రైతే రాజు అని డబ్బా కొట్టుడు రైతులకు ఒరిగింది ఏమిలేదు. ఆరుగాలం కష్టపడ్డా పలితం లేక పంటలు ఎండి, నకిలీ మందులు, నకిలీ విత్తనాలతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. కృష్ణాజిగూడెంకు 8 కిలోమీటర్ల దూరంగా ఉన్న మల్లన్నగండి రిజర్వేయర్ ద్వారా గేట్లు ఎత్తినట్లు ఐతే కృష్ణాజిగూడెం పాతచెరువునుండి పల్లగుట్ట చింతల చెరువు మరియు అక్కడి నుండి మూడు కుంటల క్రింద పంటలకు నీరు అందుతుంది. ఇంకో 20 రోజులఐతే చేతికి వచ్చే సమయంలో వేల ఎకరాల వరి పంటలకు సాగునీరు అందాక పొట్ట దశలో ఉన్న వరి పంటలు ఎండిపోవడానికి సీద్ధంగా ఉన్నాయి వేసవిలో ఎండలు ముదురుతున్న సమయంలో భూగర్భజలాలు తగ్గి బోరులు బావులలో నీళ్ళు అందక వేల ఎకరాలు వరి,మొక్కజొన్న పంటలు ఎండే పరిస్థితి కనబడుతోంది. చెరువుల కుంటలకు సాగునీరు విడుదల చేయడంలో విఫలం అవుతుదన్నారు కావున ఇప్పటికైనా స్పందించి వెంటనే సాగునీరు విడుదల చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తావున్నది లేనియెడల రైతులను సమీకరించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫిసు, కలెక్టర్ ఆఫిసు ల ముట్టడికి పిల్పునిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సాదం పరమేష్, రమేష్, జక్కుల కొమరయ్య, సాదం కానుకరాజు, సాదం ఐలయ్య,,సాదం నరేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి



మనకొండూర్ మార్చి 31 (ప్రజామంటలు): మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా మండలంలో ఫోరండ్ల, మల్లాపూర్, నర్సింగాపూర్, మొగిలిపాలెం, మక్తపల్లి గ్రామాలను పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు. అనంతరం మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పట్టణ వాసులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి

**మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ నిర్మాణంలో బాగంగా ప్రతి డివిజన్ పరిదిలో సీసీ రోడ్డు నిర్మాణాలు, 24 గంటలు నీటి సరఫరా అందేలా చూస్తున్నామని, విలీన గ్రామాల పరిధిలో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, వివిధ డివిజన్ కార్పోరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ 2 హెచ్ ఆధ్వర్యంలో చర్మకార వృత్తిదారులకు గొడుగుల పంపిణీ



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో జనగామ పట్టణములో వివిధ కూడలిలో ఎండలో కూర్చొని చెప్పులు కుట్టుకుంటు జీవనం సాగిస్తున్న 9 మందికి చర్మకార వృత్తిదారులకు గొడుగులు పంపిణి చేసినట్లు ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మూడే రవి నాయక్ తేలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య సహకారంతో చర్మకార వృతికళాకారులకు గొడుగులు పంపిణీ చేశామని చెప్పారు. ఎండ కాలంలో రోడ్డు పక్కన ఎండకు కూర్చొని ఎంతో ఇబ్బంది పడుతుంటారని, వీరికి గొడుగులు ఎండ,వాన కాలాలల్లో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కరుణాకర్, తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య, బొట్ల సుమతి, సోమరాజు, కరుణాకర్, జహీరుద్దీన్,కుమార్ పాల్గొన్నారు.

కేసిఆర్ పథకాలు... పేదలకు వరాలు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత మంత్రి ఈశ్వర్



**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** నిరంతర అభివృద్ధి కాముకులు అయిన కేసిఆర్ ఎలాంటి పథకం అమలు చేసినా అది నిరు పేదలకు వరంగా మారుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం ధర్మపురి క్షేత్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 67 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధిత చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కేసిఆర్ పాలన దేశానికి దిక్సూచిగా ఉందన్నారు. ప్రజలకు జవాబు దారిగా కేసిఆర్ నేతృత్వంలో అమలు అవుతున్న అన్ని వర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభి వృద్ధి, నిత్య నూతన కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయ న్నారు. కేసిఆర్ తీసుకునే ప్రజాహిత నిర్ణయాలను తెలంగాణ ప్రజలు వెన్ను తట్టి ప్రోత్సహిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, తహసీల్దార్ వెంకటేశ్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ చరణ్ రావు, మండల, పట్టణ తెరాస అధ్యక్షులు శేఖర్, రాజేశ్, నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిలో పౌరహక్కుల దినోత్సవం

**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** మండలంలోని రత్నగిరి గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్, సర్పంచ్ వంగ సురేష్ ల ఆధ్వర్యంలో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవిత మాట్లాడుతూ%ొ%. అంటరానితనాన్ని నిర్మూలించలన్నారు. ప్రజలకు రాజ్యాంగంలోని ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ప్రజలకు సంబంధించిన పౌర హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహబూబ్ అలీ, ఆర్ఐ, విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ, పంచాయితీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి ఆర్టీసి డిపో తరలింపు అనేది దుష్ప్రచారం



**మెట్ పల్లి మార్చి 31 (ప్రజామంటలు):** పట్టణ మరియు పరిసర గ్రామా ప్రజలకు, ఆర్టీసీ సిబ్బందికి, ఆర్టీసీ కార్మికులకు నమస్కారం. ఇటీవల సామజిక మాధ్యమాల్లో మరియు వార్తల్లో కొందరు రాజకీయ నిరుద్యోగులు మెట్ పల్లి ఆర్టీసీ డిపోని తరలిస్తున్నారని దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారు. ఉన్నవాటిని తరలించే అలవాటు, ప్రభుత్వ సంస్థల్ని ప్రయివేట్ పరం చేసే అలవాటు మా టీఆర్ఎస్ పార్టీకి లేదు. ప్రభుత్వ సంస్థల్ని అమ్మి ప్రజలకు ఇబ్బంది పెట్టె పార్టీ బీజేపీ పార్టీ. కానీ టీఆర్ఎస్ ఏ సంస్థను తీసేయదు, అబద్ధపు ప్రచారం చేసే రాజకీయ నిరుద్యోగులని నమ్మి మోసపోకండి. మన మెట్ పల్లి పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది, అందులో ఎవరికీ ఎటువంటి సందేహం అవసరం లేదని కోరుట్ల ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా తెరాస జిల్లా అధ్యక్షులు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్పష్టం చేశారు.

## మెట్ల బావి పనులు ఆగస్ట్ 15 లోగా పూర్తి కావాలి మంత్రి తలసాని



**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట లోని మెట్ల బావి ( స్టెప్ వెల్ ) పునరుద్దరణ పనులను రానున్న ఆగస్ట్ 15 లోపు పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మెట్లబావి పునరుద్దరణ పనులను అధికారులతో కలసి మంత్రి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచే పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. నిజాం హాయంలో నిర్మించిన మెట్ల బావి చెత్త చెదారంతో నిండిపోగా , వాటిని తొలగించి పనులు చేపట్టినట్లు తెలిపారు. మంత్రి వెంట జీ హెచ్ ఎమ్ సీ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటి కమిషనర్ ముకుందరెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు కల్పన తదితరులు ఉన్నారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**తిమ్మాపూర్ మార్చి 31 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో వీరంజనేయ లక్ష్మీ సహిత భవాని వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శివ పార్వతి కల్యాణ మహోత్సవం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ నూనె సురేష్ మరియు డైరెక్టర్లు భక్తులను అధిక సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**సైదాపూర్ మార్చి 31 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ రమణాచారి తెలిపారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పన్నెండు వేల రూపాయలు, రెండోవ బహుమతి ఆరు వేల రూపాయలు ఇవ్వబడును. దీనికి గాను ఎంట్రీ ఫీ పన్నెండు వందల రూపాయలు, రీ ఎంట్రీ ఫీ ఎనిమిది వందల రూపాయలు నిర్ణయించారు. ఆసక్తి కలవారు ఈ నంబర్స్ కి 7675916506, 7306695687 సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

## వరి దాన్యాన్ని కేంద్రం కొనాల్సిందే




**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. అనంతరం రైతులకు మంజూరు అయిన రు.30,00,000/- రుణాలను అందజేసి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు, రూరల్ ఎంపిపి రాజేంద్రప్రసాద్ కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు, వైస్ చైర్మన్ శీలం సురేందర్, రైతుబంధు మండల కన్వీనర్లు నక్క రవీందర్ రెడ్డి, జుంబర్తి శంకర్, జిల్లా రైతు బంధు నాయకులు దామోదర్ రావు, బాల ముకుందం, పాక్స్ డైరెక్టర్లు, రైతులు తదితరులున్నారు.

## షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ప్రారంభించిన మాజీ మేయర్ రవీందర్ సింగ్



**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం సీతారంపూర్ లో షాట్ ఫిలింను మాజీ మేయర్ రవీందర్ సింగ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో కొందరిని చిన్న చూపు చూస్తున్నారని,టాలెంట్ ఎ ఒక్కరికీ సొంతం కాదని, అన్ని వర్గాల ప్రజలకు ఈ సమాజానికి సేవా చేసే గుణాలు ఉన్నాయని ఈ షాట్ ఫిలిం ద్వారా సమాజానికి తెలియజేయాలని అన్నారు. పూసాల సాయి కథ స్రీన్ ప్లే దర్శకత్వంలో ఒక సందేశాత్మక చిత్రం రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, అడ్వకేట్ సాదవేణి వినయ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కేసీఆర్‌ను గద్దె దించాలిసిందే



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఏప్రిల్ 09 న హైదరాబాద్ లో తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయడానికి మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జనగామ జిల్లా కేంద్రంలో ప్రారంభించిన రాజ్యాంగ పరిరక్షణ విద్యార్థి యుద్ధభేరి ప్రచార యాత్ర రెండవ రోజుకు చేరుకుంది. మొదటి రోజు జనగామ జిల్లా కేంద్రంలోని అన్ని హాస్టల్స్, కళాశాల్లో విద్యార్థులతో చైతన్య సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు కొనసాగింది. గురువారం ఎస్ ఎం హెచ్ డిగ్రీ హాస్టల్స్, బిసి, ఎస్.సి, ఎస్.టి గురుకులంలో విడివిడిగా సభలు పెడుతూ శామిర్ పేట మీదుగా రాత్రికి బచ్చన్నపేటకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.... కేసీఆర్ తెలంగాణలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాచరిక నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఆగస్టు 14 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోట మీద జెండా ఎగురవేసి నిజాం నియంతృత్వానికి వారసుడిగా కేసీఆర్ నిరూపించుకున్నారని విమర్శించారు. అంబేద్కర్ వ్యతిరేకి కేసీఆర్ కు, అంబేద్కర్ గౌరవించే శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి అని ఇది ఏప్రిల్ 09 న హైదరాబాద్ లో జరుగబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ విద్యార్థి ప్రచార యాత్ర ప్రతినిధులు ఎం.ఎస్.ఎఫ్. జిల్లా ఇంచార్జి పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా నాయకులు ఇనుముల అనిల్ మాదిగ, ఎం.ఎస్.పి మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ నేతలు ప్రవీణ్ మాదిగ, కల్లెపు చందు మాదిగ, మేడ సురేష్ మహాజన్, గుండె ఉదయ్ కిరణ్, కుమార్, వంశీ, రమేష్ పాల్గొన్నారు.

## రసాభాసగా జనగామ మునిసిపల్ సమావేశం

**పట్టణ ప్రజల దాహార్తిని తీర్చాలని కౌనిలర్స్ డిమాండ్**



జనగామ మార్చి 31 (ప్రజామంటలు): జనగామ మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన మునిసిపల్ సమావేశంలో కౌన్సిలర్లు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై గళమెత్తారు.ముఖ్యంగా పట్టణంలో గత కొద్దిరోజులుగా నీటి కోసం పట్టణ వాసులు పడుతున్న ఇబ్బందులను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు.డ్రైనేజీ సమస్యలు, మునిసిపల్ సిబ్బంది ని సరిగా పనిలోకి వినియోగించుకోక పోవడం తదితర అంశాలను ప్రస్తావించారు. పాఠశాలల్లో మునిసిపల్ సిబ్బంది శానిటేషన్ పనులు చేయడం పై కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, హరిశ్చంద్ర గుప్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మునిసిపల్ సిబ్బంది పట్టణానికే సరిపోరని వారిని ఇంకా పాఠశాలల శానిటేషన్ కు ఎలా ఉపయోగిస్తారని అన్నారు. ముందస్తు నిధులు చెల్లింపులపై సభ్యులు కౌన్సిల్ ను నిలదీశారు. పట్టణ సమస్యలను కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామని ఇంచార్జ్ కమిషనర్ (డి.ఇ) చంద్రమౌళి కౌన్సిల్ లో తెలిపారు. సభ్యులు లేవనెత్తిన పలు పట్టణ సమస్యలపై అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ వివరణ ఇస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పురపాలక సంఘం, జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేషం



జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు): జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక అధ్యక్షురాలు డా. బోగ శ్రావణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిథులుగా స్థానిక సంస్థల యం.యల్.సి యల్. రమణ , జగిత్యాల శాసన సభ్యులు డా. యం. సంజయ్ కుమార్ విచ్చేయడం జరిగినది. ఈ సంధర్భముగా మొదటిసారి కౌన్సిల్ సమావేశమునకు విచ్చేసిన యం.యల్.సి మరియు పట్టణ అభివృద్ధికి ఎల్ల వేళల సహకరిస్తూ దిశా నిర్దేశము చేస్తున్న శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్కు పాలక వర్గం సన్మానం చేయడము జరిగినది. 2020-21 సం.నకు గాను మహిళా సంఘ సభ్యులకు స్త్రీనిధి ద్వారా ఆర్థిక స్వలంభాన కల్పిస్తూ చేస్తూ 100% ప్రజలకు చేరువ చేసినందుకు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి వచ్చింనందుకుగాను కౌన్సిల్ సభ్యులందరు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భముగా యం.యల్.సి మాట్లాడుతూ.... చట్ట సభలు అయిన పార్లమెంట్ మరియు అసెంబ్లీలలో ప్రాతినిత్యం వహించుటకు జగిత్యాల ప్రజలు అవకాశము కల్పించగా ఇపుడు మూడవ చట్ట సభ మండలిలో ప్రతినిత్యం వహించుటకు సహకరించిన వార్డు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలతో నేరుగా మమేకమయ్యే భాధ్యత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులదని దానిని సద్వినియోగ పరుచుకుంటూ, ప్రజలకు మౌలిక వసతుల కల్పన మరియు నిత్యవసరములు అయిన నీరు, పారిశుద్యం మరియు వీధి దీపములపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే ప్రజలలోకి వెళ్ళాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భముగా యం.యల్.ఎ మాట్లాడుతూ.... ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక బస్తి ధవఖానా ఏర్పాటు చేయుటకు తెలంగాణ ప్రభుత్వము గత అసెంబ్లీ సమావేశములో తీర్మానించుకున్న ప్రకారము జగిత్యాల పట్టణమునకు అవసరమైన బస్తి దావఖానలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగినదని అందులో భాగముగా ఖిలగడ్డ, మిషన్ కాంపౌండ్ మరియు గాంధీ నగర్ ఏరియాలలో ఇప్పటికే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉన్న దృష్ట్యా టి.ఆర్ నగర్ యందు నూతన బస్తి దావఖాన ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అలాగే జగిత్యాల వ్యవసాయ ఆదారిత ప్రాం తం అని సగం జనాభా దాని పైనే ఆధారపడి ఉన్నారని కాని కేంద్ర ప్రభుత్వ మొండి వైకరి వలన రైతులు నష్టపోతున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వమూ రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా కార్యక్రమాములు మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నీ బాగు పరుచుకున్నామని జగిత్యాల నీటి మట్టం చాల వృద్ధి చెందినదని, మన జగిత్యాల జిల్లానే తెలంగాణలో వరి పండించడములో రెండో స్థానములో ఉందని, పండించిన వరిని నిల్వ చేయుటకు రాష్ట్ర వ్యాప్తముగా అనేక గోదాములు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించినదని కేంద్ర ప్రభుత్వమూ ఒక్క గోదాము ఏర్పాటు చేయకపోగా పండిచిన పంటను కొనడం లేదు.. కావున వరి కొనేది కేంద్ర ప్రభుత్వమే రబీ సీజన్ వేసంగి పంటను కేంద్ర ప్రభుత్వమూ కొనుగోలు చేయాలనీ, రైతుల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువస్తు తీర్మాణం ప్రవేశపెట్టడాన్ని స్వాగతించారు. ఇట్టి సమవేశములో చేర్ పర్సన్ మాట్లాడుతూ సమావేశమునకు హాజరు అయిన గౌరవ యం.యల్.సి యల్.రమణ మరియు శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ఇద్దరు చాల అనుభవజ్ఞులని వీరి సహకారముతో పట్టణమును అభివృద్ధి పథములో ముందుకు తీసుకెళ్తామని అన్నారు . ఇట్టి సమావేశము యందు పాలక వర్గ సభ్యులందరు ప్రతి పండుగలను అంగరంగ వైభవముగా నిర్వహించుటకు ప్రతిష్టాత్మకంగా నిర్ణయము తీసుకున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. అందులో భాగముగా రాబోవు పండుగలకు ప్రజలకు ఏర్పాట్లు కల్పించుటకుగాను రంజాన్ మాసమునకుగాను ఏర్పాట్లు చెయుటకు, దేవా లయముల యందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమునకు ఏర్పాట్లు చేయుటకుగాను, అలాగే మున్సిపల్ కార్యలయము యందు గతములోలాగే ఉగాది పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ ఆమోదించడమైనదని, అలాగే పట్టణములో బస్తి దవాఖాన ప్రభుత్వ అదేశముల ప్రకారము జిల్లా ఆరోగ్య సొసైటీ ద్వారా చేపట్టుటకు మున్సిపల్ తీర్మానించడమైనదని, జగిత్యాల పట్టణము వ్యవసాయదారిత ప్రాంతం అని, కావున పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వరి దా న్యములను ఎలా కొనుగోలు చేస్తున్నారో తెలంగాణ రాష్ట్రములో పండించిన రబీ, వరి ధాన్యము మొత్తమును కేంద్ర ప్రభుత్వము కొనుగోలు చేయవలేనని ప్రధానమంత్రి కి విజ్ఞప్తి చేస్తూ కౌన్సిల్ సభ్యులందరు ఏకగ్రీవ తీర్మానం చేయడమైనదని తెలిపారు. అలాగే 2020-21 సం.లో మహిళా సంఘ సభ్యులకు స్త్రీనిధి ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ 100% ప్రజలకు చేరువ చేసినందుకు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి వచ్చిందని, అలాగే ఈ సంవత్సరము కుడా ముందుంజలోనే ఉందని ఇలాగె ఇట్టి దానిని కొనసాగించాలని తెలిపారు. మున్సిపల్ భవన నిర్మాణము చేసి 20 సంవత్సములు అయినదని, మహిళలకు టాయిలేట్స్ కూడా లేవని మరియు చెత్తు పూర్తిగా పాడై నీటితో కురుస్తున్నదని రేనోవేషణ్ చేస్తే ప్రతిపక్ష సభ్యులు వా స్తు దోషం అని అసత్య ప్రచారాలు చేస్తూన్నారు. ఈ సందర్భముగా ప్రతి పక్ష సభ్యులు పుర ప్రజల కొరకు మరియు అభివృద్ధి కొరకు మాతో కలిసి పని చేయాలనీ అంతే కాని అసత్య ప్రచారాలు మానుకోవాలని కోరారు . మా పాలక వర్గం జగిత్యాల పట్టణ అభివృద్ధి మరియు సంక్షేమము కోసం మాత్రమే పని చేస్తుందని ఈ సందర్భముగా తెలియజేసారు. ఇట్టి సమావేశము యందు కమిషనర్ స్వరూప రాణి, వైస్ చేర్మెన్ గోలి శ్రీనివాస్, వార్డు సభ్యులు మరియు కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉచితంగా క్యాన్సర్ ఆపరేషన్ చేసిన విశ్రాంత ఆర్మీ వైద్య నిపుణులు డాక్టర్ మాచర్ల బిక్షపతి



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** సేవా గుణంలో మరోసారి ఆదర్శంగా నిలిచారు విశ్రాంత ఆర్మీ వైద్య నిపుణులు డాక్టర్ మాచర్ల బిక్షపతి. జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన మారిపెల్లి సోమయ్య గత కొంత కాలంగా తన ఎడమ కాలికి క్యాన్సర్ తో బాధపడుతున్నారు. అతనికి హన్మకొండ లోని ప్రముఖ జి.ఆర్. హాస్పిటల్ లో సుమారు లక్ష రూపాయల విలువైన ఆపరేషన్ ని తన స్వంత ఖర్చులతో పెట్టి తన దాతృత్వాన్ని చాటుకున్నారు బిక్షపతి. సోమయ్య కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచి కుటుంబాన్ని కాపాడి వారి జీవితంలో కాంతులు విరజింపచేసారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. చిన్నప్పుడు మా తల్లి ఎన్నో కష్టాలతో నన్ను డాక్టర్ ని చేసిందని, అలా కష్టాలతో అభ్యసించిన విద్యతో పలువురు పేద ప్రజలకు సహాయం చేయడం చాలా ఆనందంగా వుందని అన్నారు. ఇలాంటి అత్యుత్తమైన సేవలు అందించిన కల్నల్ డాక్టర్ బిక్షపతికి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జైన రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కూడ ఎన్నో సేవలు

## ములుకనూర్ పోలీస్ కట్టడి ముట్టడి



**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కాజిపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ములుకనూర్ లో కట్టడి- ముట్టడి కార్యక్రమంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచే పోలీసు బలగాలను ములుకనూర్ బస్టాండ్ లో మోహరించారు. షాపులలో సోదాలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి, గుట్కా వంటి అక్రమ వ్యాపారాలు జరుగుతున్నాయనే అనుమానంతో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ద్వి చక్రవాహన పత్రాలు, ఆధార్ కార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ%ొ%. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటు చేసి, కట్టడి- ముట్టడి కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ములుకనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మాట్లాడుతూ%ొ%. యువత పెడదారి పట్టడానికి తల్లిదండ్రులే కారణమని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీపీ శ్రీనివాస్, ములుకనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, ధర్మసాగర్ సీఐ, ఎస్సైలు సురేష్, నవిత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు నివేశిక స్థలాలు కేటాయించాలి



**హుస్నాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** జర్నలిస్టులకు వెంటనే నివేశిక స్థలాలు కేటాయించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.హనుమంతు డిమాండ్ చేశారు.హుస్నాబాద్ పట్టణంలో నియోజక వర్గ జర్నలిస్టుల ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు.సమావేశం అనంతరం మంత్రి హరీష్ రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.డి ఆదిల్, ఉప అధ్యక్షులు అక్రమ్, అలుగు రమేష్, మాడుగుల రామకృష్ణ, కాషబోయిన రవీందర్, రుద్రారపు సంతోష్ కుమార్, చరణ్, వెంకటేష్, నర్సింగ్, ఫిరోజ్ హుస్నాబాద్ నియోజకవర్గ ఏడు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.




హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన షడ్మాకి రాజవ్వ కుటుంబ సభ్యులను వృక్ష ప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన టీమ్ జేఎస్అర్ సభ్యులు

## కరెంట్ ఛార్జీలను తగ్గించండి

**బీజేపీ నేతల ఆందోళన, తహసీల్దార్‌కు వినతిపత్రం**



**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** పెంచిన కరెంట్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బన్సీలాల్పే ట బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈమేరకు గురువారం సికింద్రాబాద్ తహసీల్దార్ బాల శంకర్ కు వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే నిత్య వసరాల వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు కరెంట్ ఛార్జీలు మోయలేని భారంగా మారిందని వారు వాపోయారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, కార్పొరేటర్ చీర సుచిత్ర, నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, పెద్ది రవీందర్, కె.హరినాథ్ నాయీ, ఎస్.రాజు, వై.సురేశ్, వై.శ్రీనివాస్, కుర్మ శంకర్, డి.లక్ష్మీ, సాయి కిరన్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే ఇల్లు నిర్మాణం

**బన్సీలాల్ పేట కార్పోరేటర్ హేమలత**



**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** తాము నిబంధనల ప్రకారమే ఇంటిని నిర్మించుకొన్నామని, కాని కొందరు తమంటే గిట్టని వారు అనవసరంగా బురద చల్లుతున్నారని బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత అన్నారు. ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ.... ఇంటి ముందున్న ఫుట్ పాత్ ను తాము ఆక్రమించుకోలేదని, పైగా హరితహారంలో భాగంగా ఇంటిముందు మొక్కలు కూడ నాటామని పేర్కొన్నారు. తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని, భాద్యతయుతమైన ప్రజాప్రతినిధిగా ఉన్న తమపై అవాస్తవ ఆరోపణలు చేస్తే చూస్తు ఊరుకోబోమన్నారు. కాలనీలో ఓ వ్యక్తి తమపై కక్ష కట్టి ఇలాంటి నిరాదరణ ఆరోపణలు చేస్తున్నాడని, ప్రజలకు వాస్తవాలు తెలుసు నని కార్పొరేటర్ హేమలత స్పష్టం చేశారు. తాము చేస్తున్న ప్రజా సంక్షేమ పనులు, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని వారు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

## ములుకనూంలో ఘనంగా సివిల్ రైట్స్ డే వేడుకలు




**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సివిల్ రైట్స్ దినోత్సవాన్ని బుధవారం ములుకనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ . ప్రతి ఒక్కరూ హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులు కలెక్టర్ కు పిర్యాదు



**జగిత్యాల ప్రతినిధి మార్చి 31 (ప్రజామంటలు):** గ్రామ పంచాయతీ రికార్ధుల పరిశీలనకు వచ్చిన (సిసిఆర్) కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులకు సహకరించకుండా సమాచార హక్కుచట్టం ఉల్లంగించిన కొడిమ్యాల ఎంపీఓ పై చర్యలు తీసుకోవాలని సిసిఆర్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈమేరకు గురువారం సంస్థ ప్రతినిధులు ప్రభాకర్, చరణ్ కాంత్, గంగారాం లు జిల్లా కలెక్టర్ కు ఎంపీఓ పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మాయ్యపల్లి గ్రామ పంచాయితీ రికార్ధుల పరిశీలన కొరకు మార్చి 29న అనుమతి పొందిన సిసిఆర్ ప్రతినిధులు ప్రభాకర్పం, చరణ్ కాంత్ లు తెలిపారు. గ్రామపంచాయితీ కార్యాలయానికి 29 న 15 మంది సంస్థ నుంచి వెళ్లగా తాళం వేసి ఉండగా పంచాయితీ కార్యదర్శి కీ చరవాణి ద్వారా సంప్రదించామని కరోనా వచ్చిందని తెలిపాడని వివరించారు. ఈవిషయాన్ని కొడిమ్యాల ఎంపిడిఓ ను సంప్రదించగా ఎంపీఓ డబ్బుతిమ్మయ్య పల్లెకు రావడం జరిగిందన్నారు.



స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తల్లి అంతిమ యాత్రలో పాల్గొన్న భీమదేవరపల్లి దళిత సంఘాల నాయకులు తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ కండే సుధాకర్, జిల్లా నాయకులు పొన్నాల వినోద్, వేములు జగదీష్, రాజన్న

## హుస్నాబాద్ బార్ అసోసియేషన్ లో మండల వాసులు

**దుబ్బాక నాగరాజు, సిక ప్రదీప్ లకు స్థానం**

**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** హుస్నాబాద్ బార్ అసోసియేషన్ 2022-2023 సంవత్సరమునకు గాను గురువారం ఎన్నికల అధికారి జి.రఘువీరచారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సాయిని మల్లేశం, ఉపాధ్యక్షులుగా కన్నోజు రామకృష్ణ, జనరల్ సెక్రటరీగా ఒగ్గోజు సదానందం, జాయింట్ సెక్రటరీగా బోయిని సురేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.మురళీమోహన్, దుబ్బాక నాగరాజు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పైడిపెల్లి ఆంజనేయులు, సిక ప్రదీప్ మరియు లైబ్రరీ సెక్రటరీగా జెరిపోతుల రవీందర్ లు ఎన్నిక ఐనట్లు ఎన్నిక అధికారి తెలిపారు.



బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను మంత్రి కరీంనగర్ మీసేవ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కరీంనగర్ జోన్ ఆర్టీసీ ఆర్.ఎం ఖుశ్రోషా ఖాన్ మరియు డి.ఎం లు.

## టీచర్స్ భవన్ కోసం మంత్రికి వినతి



**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గంలో టీచర్స్ భవన నిర్మాణం కొరకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను వారి క్యాంప్ కార్యాలయం వద్ద టీచర్స్ భవన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ఉపాధ్యాయ భవనం అవసరం ఎంతైనా ఉంది. మన నియోజకవర్గ స్థాయిలో ఏదైనా శిక్షణ కార్యక్రమం,ఉపాధ్యాయుల పదవి విరమణ కార్యక్రమం, ఉపాధ్యాయుల సమావేశం మొదలైన కార్యక్రమాలు నిర్వహణ కొరకు మనకు ఒక భవనం ఆవశ్యకత ఉందని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, వివిధ సంఘాల నాయకులు మరియు ఉపాధ్యాయులు గజంభీకార్ గోవర్ధన్, దాసరి భీమయ్య, చెరుకు రాజన్న, బండారి సతీష్, సాదు శ్రీకాంత్, గాదె శ్రీనివాస్, కస్తూరి వేణుగోపాల్, దహగం గణేష్, రొట్టె శ్రీనివాస్, బండి మహేష్, నామ్ దేవ్, కాశెట్టి రమేష్, ఓజ్జల మహేష్, ముత్తినేని సత్తయ్య, మెరుగు రమేష్, బక్కశెట్టి మల్లేశం, దొంతుల శ్రీధర్, బండి ప్రవీణ్, గుండా రాజేశ్వర్, బుగ్గరపు హరీష్, యం.డి. మసూద్ బేగ్, సంద వెంకటేష్, తాంద్ర సుధాకర్ మరియు కాశెట్టి వెంకటరమణ, మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల నడ్డివిరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాల తీరుపై ధ్వజం**
**జగిత్యాల జిల్లాలో పెరిగిన ధరలపై మండిపడ్డా కాంగ్రెస్ శ్రేణులు**
**రాయికల్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సిలిండర్ మోస్తూ ఆందోళన**
**జగిత్యాలలో మహిళలు వంటవార్పుతో నిరసన**



**జగిత్యాల రాయికల్ మార్చి 31 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా ధరలు పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. గతంలో పాలంచిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డాయాని, నేటి బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలపై ధరల రూపంలో పెనుభారాన్ని మోపుతున్నాయని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పేదల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వాలు అన్నింటిపై ధరలు పెంచి భారం మోపడం సమంజసం కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగిత్యాల జిల్లా వ్యాప్తంగారాస్తా రోకో లు ధర్నాలు, వంటా వార్పులతో నిరసనలు తెలిపాయి. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం, విద్యుత్ ఛార్జిలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మండల కేంద్రంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టారు. జీవన్ రెడ్డి సిలిండర్ ఎత్తుకుని నాయకులతో రాయికల్ లో ఆందోళన చేపట్టారు. రోడ్డుపై వంటవార్పు కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు భోజనాలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై పెనుబారం మోపిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి సామాన్యులకు, రైతులకు, అన్నీ వర్గాల వారిపై విద్యుత్ భారం మోపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడు దొంగల్లా మారాయని ఆరోపించారు.కార్యక్రమంలో గోపు మాధవి, రవీందర్ రావు, గంగారెడ్డి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ ఆధ్వర్యంలో ఇందిరా భవన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వచ్చి కొంత సేపు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి ప్రభుత్వాల వైఖరి నిరసిస్తూ ఆందోళన చేశారు.మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ మన్సూర్ అలీ సిలిండర్ ను భుజానవేసుకుని నిరసన తెలిపారు. మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమంలో పాల్గొని వంటవార్పు చేపట్టారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు పార్టీలు వేరైనా ప్రజలను దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, విజయ లక్ష్మీ, కళ్ళేపెల్లి దుర్గయ్య, బండ శంకర్, నక్కజీవన్, జున్ను రాజేందర్, మన్సూర్, కొత్త మోహన్ తదితరులు విమర్శించారు.పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తాటిపర్తి దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు, బింగి రవి, చిట్ల అంజన్న, పులి రామ్, గుండా మధు, రమణ, అల్లాల సరిత, రజిత, చిట్ల లత, బింగి సుమ, మొగిలి, బీరం రాజేష్, నేహాల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి, ధర్మపురి, బుగ్గారం, కోరుట్ల, సారంగాపూర్, మెట్పల్లి తదితర మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరల పెరుగుదలపై నిరసన తెలిపారు.వేముల సుభాష్, నర్సాగౌడ్, రామ గౌడ్, రహమాత్ ఖాన్, ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, కొండ్ర రాంచంద్రరెడ్డితో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

## ఆరోగ్య నియమాల అమలులో అశ్రద్ధ చేయరాదు



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయకుండా ఉండాలని ప్రముఖ ఫిజిషియన్, డయాబెటిలాజిస్ట్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డా. ప్రియతమ్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆద్వర్యంలో శ్రీనివాసా నర్సింగ్ హెూం సౌజన్యంతో గురువారం రోజున నిర్వహించిన ఉచిత స్పేశియాలిటీ వైద్య శిబిరంలో డా. ప్రియతమ్ రెడ్డి, డా. డి. శ్రావణి పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లను శరీర అవసరాలకు అనుగుణంగా మార్చుకొని పాటించాలని, మధుమేహం విషయంలో ధూమ, మద్య పానాలకు, వత్తిడికి దురంగా ఉండాలని సూచించారు. ఈ రోజు శిబిరంలో 90 కి పైగా అవసారార్తులకు పరీక్షలు నిర్వహించారు. పూర్వ జిల్లా గవర్నర్ డా డి. లవకుమార్ రెడ్డి మార్గదర్శనం లో నిర్వహించిన ఈ శిబిరంలో ఇ సి జి, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా చూసారు. ఉప జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిబిరాన్ని ప్రారంభిస్తూ అవసరార్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రోజు 45వ వివాహ దినోత్సవం జరుపుకుంటున్న పూర్వ జిల్లా గవర్నర్ డా. డి. లవకుమార్ రెడ్డి ఉమాదేవి దంపతులు కేక్ కట్ చేశారు. దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కే. సి. జాన్ బన్నీ, రీజియన్ ఛైర్మెన్ పెద్ది వెంకట నారాయణ, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, మాచర్ల సత్యనారాయణ, పి. హరికిషన్ రెడ్డి, బచ్చు రమేష్, కన్న శ్రీనివాస్ ఎల్. శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు.

## బోయిగూడ లైబ్రరీ లో పర్నీచర్ కొరత





**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** ప్రజల నుంచి లైబ్రరీల పేర కోట్లాది రూపాయలను ఇతర పనులకు వినియోగిస్తున్న జీహెచ్ఎమ్సీ అధికారులు లైబ్రరీలను పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. సెస్ ఫండ్స్ ను లైబ్రరీలకు ఇవ్వక పోతుండటంతో లైబ్రరీల్లో మౌళిక వసతులు కరువయ్యాయి. బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ లైబ్రరీ లో పర్నీచర్ కొరత ఉంది. స్వంత భవనం ఉన్నప్పటికీ కుర్చీలు 20, రీడింగ్ టేబుల్స్ 3 మాత్రమే ఉన్నాయి. రీడర్స్ సంఖ్యకు అనుగుణంగా మరో 20 కుర్చీలు, 2 రీడింగ్ టేబుల్స్ అవసరం ఉంది. గతంలో కన్నా ప్రస్తుతం రీడర్స్ సంఖ్య పెరిగారు. ప్రస్తుతం రీడర్స్ సంఖ్య డేలీ 45%--%50 మద్య ఉంటోంది. కాంపీటీటీవ్ బుక్స్ ఉన్నాయి. లైబ్రరీ లో ఒక లైబ్రరియన్, స్వీపర్ ఉన్నారు. అడిగిన వారికి బుక్స్ తెప్పించి ఇస్తున్నాం శాలిని, లైబ్రరియన్, బోయిగూడ లైబ్రరీలో కాంపీటీటీవ్ బుక్స్ ఉన్నాయి. అయితే ఎవరైన తమకు అవసరమైన బుక్స్ కావాలని అడిగితే వెంటనే ఇండెంట్ పెట్టి తెప్పించి, అందుబాటులో ఉంచుతున్నాం. ఒక్క ఫర్నీచర్ కొరత తప్ప పెద్దగా సమస్యలు లేవు

# సామాజిక మిత్రుల ఔదార్యం

**క్యాన్సర్ బాధితుడి వైద్య ఖర్చులకు రూ. 1.33 లక్షలు విరాళాలు.**



**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** అసలే పేద కుటుంబం.... దానికి తోడు ఇద్దరు కుమారులు పుట్టుకతో మూగ తో జన్మించారు. తిండి ఖర్చులకు ఇబ్బంది పడుతుండగా , కష్టాలు చాలవన్నట్టుగా ఇంటి పెద్ద కు క్యాన్సర్ వ్యాధి సోకింది. దాంతో వైద్య ఖర్చులకు మరింత ఇబ్బందులు పడుతుండగా సామాజిక మిత్రులు వైద్యం కోసం రూ. 1.33 లక్షలు సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు..

వివరాలిలా ఉన్నాయి: తూర్పుగోదావరి జిల్లా పిట్లం కి గ్రామానికి చెందిన మట్ట శ్రీనివాస్ యాదవ్ గత కొంత కాలం క్రితం ఉపాధి నిమిత్తం భార్య పిల్లలతో హైదరాబాద్ వచ్చాడు. హైదరాబాద్ లోని ఓ ఏరియాలో గల అపార్ట్మెంట్ బిల్డింగ్ లో వాచ్మెన్ గా పని చేస్తూ భార్య, ఇద్దరు కుమారులను పోషిస్తున్నాడు. అపార్ట్మెంట్ వాళ్ళు సమకూర్చిన గదిలోనే ఉంటున్నారు. తన ఇద్దరు కుమారులు పుట్టుకతో మూగ చెవిటి గా జన్మించడంతో ఇంటి వద్దే ఉంటారు. చాలీచాలని ఆదాయంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న శ్రీనివాస్ కు 10 నెలల క్రితం క్యాన్సర్ వ్యాధి సోకింది. ఆరోగ్యశ్రీ ద్వారా హైదరాబాదులోనే ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్పటికీ వైద్య పరీక్షలు, మందులు, రవాణా ఖర్చుల కోసం సుమారు రూ. లక్ష వరకు అప్పులు చేశారు. ప్రస్తుతం వైద్యం చేయించలేని స్థితి ఏర్పడింది. వీరి దీని పరిస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తమ మిత్రుల ద్వారా తెలుసుకొని మార్చి 2న ఫేస్ బుక్ లో వీరి వివరాలను పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, కర్ణాటకలోని బళ్ళారి కి చెందిన మిత్రులు రూ. 1.33 లక్షలు శ్రీనివాస్ భార్య దేవి బ్యాంకు ఖాతా కు పంపించారు. మిత్రులు అందించిన విరాళాలతో శ్రీనివాస్ కు వైద్యం చేయిస్తున్నారని రమేష్ తెలిపాడు.

## దళితబంధు పథకమా!? గులాబీ లూటీ పథకమా?



**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ (కెసిఆర్) ప్రభుత్వం పతిష్టాత్మకంగా దళితుల ఆర్థికాభివృద్ధికి తీసుకొచ్చిన దళితబంధు పథకం మంత్రులు, ఎమ్మెల్యేల రాజకీయ జోక్యంతో దళితబంధు పథకం టిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులకు, బందువులకు, పార్టీ ముఖ్య కార్యకర్తలకు గులాబీలూటీ పథకంలా మారిందని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత అన్నారు. గురువారం రోజున లింగాల గణపురం కళ్ళెం గ్రామంలో, జిల్లా కేంద్రంలోని దళిత వాడలో కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. షాడ యాదమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ముఖ్య అతిధిగా లలిత పాల్గొని మాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ ముఖ్య కార్యకర్తలకు అధికారపార్టీ అండదండలున్న వారికే దళితబందు వర్తింప జేస్తున్నారనియ విమర్శించారు. ఇది దళితబందు పథకమా లేక టిఆర్ఎస్ పార్టీ కుటుంబ, కార్యకర్తల గులాబీలూటీ పథకమా అని ప్రశ్నించారు. తక్షణమే దళితబంధు పథకంలో ఎంపిక చేసిన జాబితాను రద్దుచేసి మళ్ళీ గ్రామగ్రామాన అసలైన అర్హులను నిరుపేద దళితులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సరూప, శోభ, ఉపేంద్ర, కళమ్మ, కోమల, పద్మ, మారమ్మ పాల్గొన్నారు.

## రైతులందరు చల్లంగా ఉండాలని 'పెద్దయ్య దేవునికి మొక్కులు'

**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** మండలం నేరేళ్ల గ్రామంలోని మున్నూరుకాపు సంఘం సభ్యులందరు మంచిర్యాల జిల్లా దండపల్లి మండలం దుబ్బల గూడెంలోని పెద్దయ్య దేవున్ని దర్శించుకొని మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు జాజాల రమేష్ మాట్లాడుతూ.... రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, సుఖసంతోషాలతో జీవించాలని పెద్దయ్య దేవునికి మొక్కులు చెల్లించినట్లు తెలిపారు, రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి జాజాల శెంకర్, కోశాధికారి కరువత్తుల నాగరాజు కార్యవర్గ సభ్యులు, జంగిలి తిరుపతి, పాదం మినయ్య, శెంకర్,గనే బక్కన్న, చిపిరిశెట్టి శెంకర్, జాజాల రవి, మున్నూరుకాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి పనులను పరిశీలించిన కొప్పుల



ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు): ధర్మపురి కేంద్రంలో నిర్మాణం అవుతున్న 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణాలను గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను మంత్రి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసియంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, యంపిపి చిట్టిబాబు మున్సిపల్ వైస్ ఛైర్మన్ రామన్న, ఏఎంసి మాజీ ఛైర్మన్ అయ్యోరి రాజేష్, సంగి శేఖర్, సునీల్, శ్యామ్, సాంబమూర్తి మరియు అధికారులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత

**తిమ్మాపూర్ మార్చి 31 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలంలో మన్నెంపల్లి గ్రామాభివృద్ధితో పాటు మాల సంఘం కమ్యూనిటీ హాల్ మరియు వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలంటూ, ఈరోజు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయికి వినతి పత్రం అందజేసిన మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ తో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### వంగర పిహెచ్సీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

**భీమదేవరపల్లి మార్చ్ 31 (ప్రజామంటలు):** మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా క్షయ నియంత్రణ అధికారి గారు డా. మల్లిఖార్జున్ సందర్శించారు. వంగరపిహెచ్సీలో సిబ్బందితో సమావేశమయ్యారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం మాత శిశు ఆరోగ్య కార్యక్రమాలు మరియు అసంక్రమన వ్యాధులపై మరియు టి.బి వ్యాధులపై సమీక్షించారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని చేరుకోవలన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కరోనా సమయంలో వివిధ ఆరోగ్య కార్య క్రమాలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సేవలు అందేలా చూడాలని అన్నారు. టీబీ నియంత్రణలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో గొప్ప సేవలు అందించినందుకు గాను డా. మల్లికార్జున్ ప్రపంచ నియంత్రణ దినోత్సవం రోజున ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మీటింగ్ పాల్గోని విజయవంతము చేసినందుకు గాను, సిబ్బంది డిటిసిఓను స్థానిక వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రంలో డా. శ్రీనాథ్, డా. అరవిందరెడ్డి, డా. జ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com